జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 20 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 255 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:19 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హిందూ మహిళలు మేల్కోవాలి

- ఆస్తులుంటే వీలునామా రాయండి
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్ 19(ప్రజాజ్యోతి): దేశంలో హిందూ మహిళల ఆస్తులపై గత కొన్నేళ్లుగా వివాదాలు చోటుచేసుకుంటున్న వేళ సుప్రీంకోర్టు కీలక సూచన చేసింది. హిందూ మహిళ ఆస్తి

మిగతా1 2లో..

## పీఎం కిసాన్ నిధులు విడుదలచేసిన మోడీ

చెన్నై,నవంబర్19(ప్రజాజ్యోతి): రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం– కిసాన్ నిధులు విడుదలయ్యాయి. ఈ పథకం కింద 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూరులో

మిగతా 2లో..



# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

- ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
- ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ
- పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం
- స్వాగతించిన సిఎం చంద్రబాబు, పవన్
- సత్యసాయితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్న మోడీ



పుట్టపర్తి,నవంబర్19(ప్రజాజ్యోతి): సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో

మిగతా 2లో..

# పాలనలో ఇందిరాగాంధీ రోల్‌మోడల్

## ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం

## ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సీఎం

## జయంతి వేడుకలలో మహిళలకు చీరల పంపిణీ



పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు.

హైదరాబాద్,నవంబర్19(ప్రజాజ్యోతి): ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి

మిగతా 2లో..






## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- నేటినుంచి 23వరకు ఓటర్ల జాబితా సవరణ
- ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ



హైదరాబాద్,నవంబర్ 19(ప్రజాజ్యోతి): తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఇటీవల కేబినేట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. డిసెబర్‌లో ఎన్నికల నిర్వహణ ఉంటుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో కసరత్తు మొదలయ్యింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా

మిగతా 2లో..

## వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి


హైదరాబాద్,నవంబర్ 19(ప్రజాజ్యోతి): ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు

మిగతా 2లో..

# మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతం

## ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్, నంబాల తదితరులు!?



విశాఖపట్టణం,నవంబర్19(ప్రజాజ్యోతి): మారేడిమిల్లిలో బుధవారం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. వీరంతా హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సౌత్ జోనల్ కమిటీ సభ్యుడు, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్ ఇన్చార్జి జోగారావు అలియాస్ టెక్ శంకర్ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు ప్రోటెక్షన్ టీం కమాండర్, డివిజనల్ కమిటీ సభ్యురాలు జ్యోతి కూడా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ కమ్యూనికేషన్

మిగతా 12లో..

## హిడ్మాను పట్టుకుని కాల్చారు

- మావోలు పోలీసుల ముందు లొంగిపోవాలి
- మాజీ మావోయిస్ట్ జంపన్న కీలక వ్యాఖ్యలు
- హిడ్మాను చంపి.. ఎన్‌కౌంటర్ అంటారా!?
- మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి
- సిపిఐ నేత కూనంనేని డిమాండ్

హైదరాబాద్,నవంబర్ 19(ప్రజాజ్యోతి): పోలీస్ ఎన్‌కౌంటర్లో నిన్న మృతి చెందిన మావోయిస్ట్ నేత హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారని మావోయిస్టు మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు

మిగతా 12లో..

## నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

- పదోసారి ప్రమాణం చేయబోతున్న నితీశ్
- ఎన్‌డిఎ నేతగా ఏకగ్రీవంగా ఎంపిక..గవర్నర్‌కు రాజీనామా
- నేటి ప్రమాణోత్సవానికి మోడీ, అమిత్‌షా, తదితరుల హాజరు

పాట్నా,నవంబర్ 19(ప్రజాజ్యోతి): బిహార్‌లో నితీశ్ కుమార్ సారథ్యంలో ఎన్డీయే కొత్త

మిగతా 12లో..

## అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు ఇక మోక్షం

ముంబై,నవంబర్ 19(ప్రజాజ్యోతి): బ్యాంకులు, లేదా నాన్ బ్యాంకింగ్ సంస్థల్లో మదుపు చేసి మర్చిపోయిన, లేదా మిగులు సొత్తు మీకు దక్కే ఛాన్స్ ఇప్పుడు వచ్చింది. కేంద్రం ఇటీవల ఈ సొమ్ములు తీసుకునేందుకు చాలా సులువైన వెసులుబాటు కల్పిస్తోంది. ఈ సొత్తుకు మీరు హక్కుదారులు, లేదా

మిగతా 12లో..

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

## ఎలా గెలిచారో రేవంత్‌కు తెలియదా?

## బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి

## జూబ్లీహిల్స్ నాయకులతో కేటీఆర్ సమావేశం

హైదరాబాద్,నవంబర్ 19(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ

మిగతా 2లో..



# సంపాదకీయం

## కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు.

సిద్ధాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్ధాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్ధతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్లు భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు. ఇప్పుడా పరిస్థితి లేదు. రాజ్యం ఎప్పుడూ బలవంతమనైదని గుర్తించాలి. ప్రజల అండకూడా లేకపోవడంతో మావోల అణచివేత ప్రభుత్వాలకు సులువుగా మారింది. కాలానుగుణంగా టెక్నాలజీ మారింది. యువత కెరీర్ కోసం దేశం విడిచి పోతున్నారు. చదువుకోకుండా మావోల్లో చేరేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఈ పరిణామాలన్నీ మావోలు బలహీనపడడానికి కారణం అయ్యాయి. వెరసి మావోయిస్టులను ఏరిపారేయడం ప్రభుత్వాలకు సులువుగా మారింది. ఇకపోతే ఆధునిక కాలంలో మారిన పరిస్థితుల్లో మావోల పాత్ర కూడా లేకుండా పోయింది. అందుకే క్రమేపీ వారి ప్రాబల్యం తగ్గడంతో పాటు, అంతర్థానానికి కారణమయ్యింది. అందుకే వారి పోరాటాలకు ఆదరణ లేకుండా పోయింది. నిజానికి వారు పోరాడుతున్నది కూడా ఏమీ లేదు. అలాంటప్పుడు వారు అడవుల్లో ఇంకా ఉండడం దండగ. ఉన్నవారు లొంగిపోతే ప్రాణాలైనా దక్కుతాయి. అడవిలో ప్రశాంతత ఉంటుంది. సిద్ధాంతలకు విలువ లేనప్పుడు అది ఏ పార్టీ అయినా పతనం కావాల్సిందే. రాజకీయ పార్టీ అయినా, పీపుల్స్ పార్టీ అయినా చరిత్రలో కనుమరుగు కావాల్సిందే. ఇప్పుడు అదే జరుగుతోంది.

## వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్



మొదటిపేజీ తరువాయి..

ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

# అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్థిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారనిపేర్కొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత



సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా

జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..

# పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

## ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
## కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక

హైదరాబాద్,నవంబర్ 19(ప్రజాజ్యోతి): పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.



## తెలంగాణలో పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

మరోసారి సవరణకు ఎస్ఈసీ షెడ్యూలు ప్రకటించింది. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోపు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే వీలుంది. డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు మంత్రిమండలి నిర్ణయం నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. గురువారం 20వ తేదీ నుంచి ఈనెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశాలు జారీ చేశారు.సోమవారం మంత్రిమండలి భేటీలో 'స్థానిక' ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. రిజర్వేషన్ల అమలు, రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు, న్యాయనిపుణుల సలహాలపై పంచాయతీరాజ్‌శాఖ నివేదిక ఇవ్వగా దానిపై మంత్రులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈనెల 24న హైకోర్టులో విచారణ గురించి చెప్పారు. మార్చి 31లోపు పంచాయతీ ఎన్నికలను పూర్తి చేస్తేనే కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు.

పాలనలో ఇందిరాగాంధీ

# రోల్‌మోడల్

మొదటిపేజీ తరువాయి..

8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.



నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

మొదటిపేజీ తరువాయి..

కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడి పోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.



## హిందూ మహిళలు మేల్కోవాలి

మొదటిపేజీ తరువాయి..

కోసం పుట్టింటివారు, అత్తింటి వారు కోర్టు మెట్లు ఎక్కుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళలు తమ మరణానంతరం ఆస్తిపై వివాదం లేకుండా ఉండాలంటే.. వారు బతికి ఉండగానే ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో స్పష్టంగా వీలునామా రాయాలని సూచించింది.మహిళకు పిల్లలు లేకపోతే ప్రస్తుత హిందూ వారసత్వ చట్టం ప్రకారం ఆమె ఆస్తి మొదటగా భర్త కుటుంబానికి వెళ్లే అవకాశం ఉంటుందని కోర్టు గుర్తుచేసింది. కానీ చాలా సందర్భాల్లో ఆస్తి విషయమై మహిళ పుట్టింటి వాళ్లకు, అత్తింటి వారికి మధ్య వివాదాలు చెలరేగుతున్నాయని పేర్కొంది. వివాహానంతరం మహిళ గోత్రం మారుతుందన్న సంప్రదాయ అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావిస్తూ.. వివాహం తర్వాత మహిళపై ప్రధాన బాధ్యత భర్త కుటుంబానిదే అవుతుందని పేర్కొంది. కానీ పిల్లలు లేని మహిళల ఆస్తుల విషయంలో, విడాకులు తీసుకోకుండా భర్తకు దూరంగా ఉంటున్న మహిళల ఆస్తుల విషయంలో వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా వారసత్వ హక్కుల్లో తలెత్తే సమస్యలు పరిష్కరించేందుకు ప్రీ?లిటిగేషన్ మిడియేషన్ (మధ్యవర్తిత్వం) తప్పనిసరి చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మధ్యవర్తిత్వంలో వచ్చే ఒప్పందాలను కోర్టు తీర్పు (డిక్రీ) గా పరిగణించాలని తెలిపింది. కొంతమంది న్యాయవాదులు ప్రస్తుత వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(1)(బి) వివక్షాత్మకమని అభిప్రాయపడుతున్నారని, దాన్ని మార్చాలంటే చట్టసవరణ చేయాలని, అది పార్లమెంట్ చేయాల్సిన పని మాత్రమేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది.

## పీఎం కిసాన్ నిధులు విడుదలచేసిన మోడీ

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన ఓ కార్యక్రమంలో విడుదల చేశారు. దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లకు పైగా నిధులు జమకానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019 ఫిబ్రవరి 24న ప్రారంభమైంది. పీఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారు. భూమి వివరాలు ఖఓ-ఐఎ÷ూంఔ పోర్టల్‌లో నమోదై ఉండి, బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ అయి ఉన్న రైతులకు పథకం ప్రయోజనాలు అందుతున్నాయి.

**CHANGE OF NAME**

I, **TAJAMMUL HAYATH S/O SHAIK HAYATH (old name)** born on 24-08-1978 at Nirmal earlier was Holding Passport No. K1822755 DT: 23-01-2012 hereby changing my Name and henceforth in future I would be known as **SHAIK TAJAMMUL HAYATH S/O SHAIK HAYATH (new name)** H.No. 6-3-18/8A Market area, Nirmal -504106 Telangana State.

**DECLARANT.**
**SHAIK TAJAMMUL HAYATH**
**S/O SHAIK HAYATH**

**Place: Nirmal**
**Date: 19-11-2025**

## బాల్య వివాహాలు చేసుకోరాదు

**- జిల్లా మహిళా సంక్షేమ అధికారులు వెల్లడి**



**ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** వయస్సు రాని బాల్య వివాహాలను అరికట్టాలని సమాజములో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి, మౌనిక తెలిపారు. నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండల మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన బాల్య వివాహ వ్యతిరేక అవగాహన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆడ,మగ పిల్లలు మేజర్ లుగా మారే వరకు వివాహాలు చేయవద్దని కోరారు.

చిన్న వయసులో శరీర, మానసిక ఎదుగుదల తక్కువగా ఉంటుందని, ఇలాంటి సమయంలో పెండ్లీలు చేసి సరిగ్గా రుగ్మతలతో పాటు అనారోగ్య ఇబ్బందుల పాలు కావద్దని కోరారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తొంటి శంకర్,కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, శోభారాణి, దీప్తి,అంగన్వాడీ టీచర్లు రాజమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



**ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** భారతదేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాన్ని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశానుసారం మాజీ ప్రధాని ఇంద్ర గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కాంగ్రెస్ పార్టీ మహానేత మహిళ తొలి ప్రధానిగా ఉక్కుమనిషిగా ఇందిరాగాంధీ సేవలు మరువలేమని కాంగ్రెస్ పార్టీ మండల పట్టణలా అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ లతోపాటు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ జంగిల్ శంకర్ జన్నారపు శంకర్ మదిరే సత్యనారాయణ బాల సంకుల రాజేందర్ జూని,రామ్ భీమన్న నయీమ్ పట్టణ మైనార్టీ శాఖ అధ్యక్షులు షౌకత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడైనా మోక్షం లభించేనా...?

**సాదా బైనమా లబ్ధిదారుల ఆవేదన**



**లోకేశ్వరం నవంబర్ 19(ప్రజాజ్యోతి) :** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా పని మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది ప్రభుత్వాలు మారినాయి అధికారులు మారినారు కానీ మా పని మాత్రం మార్పిడి జరగలేదు గత కొన్ని సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు జరిపి సంవత్సరాలు గడుస్తున్న సాదా బైనామా కేసులు మాత్రం పరిష్కారం కాలే భూ రికార్డులలో స్వల్ప మార్పులు ఉండడం వలన గత ప్రభుత్వం ధరణి పేరుతో ఇప్పటి ప్రభుత్వం భూభారతితో చట్టాలు తెస్తున్నారు కానీ మాకు మాత్రం మోక్షం లభించలేదు అదనపు కలెక్టర్ ఆదేశంతో ఇప్పుడైనా సాదా బై నామా కేసులు పరిష్కరించి మాకు మోక్షం కలిగించేలా చర్యలు తీసుకోవాలని బుధవారం రోజున తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులు ఆవేదన చెందారు నూతన తెలంగాణ పట్టా పాస్ పుస్తకాలు రాక కొందరు ఆన్లైన్లో ఎంట్రీ లేకపోవడంతో మరికొందరు ధరణిలో మొత్తానికి లేకపోవడంతో ఇంకొంతమంది రైతులు ఇలా అనేక రకాలుగా రైతులు అవస్థలు పడుతున్నారు తప్ప పనులు మాత్రం జరగట్లేదని ఇప్పుడైనా భూ రికార్డులు పరిశీలించి గత 50 సంవత్సరాల నుండి భూములను సాగు చేస్తున్నాం కానీ పట్టా పాస్ పుస్తకాలు మాత్రం చేతికందడం లేదని ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అట్టా పాస్ పుస్తకాలు అదేవిధంగా మాపై కరుణ చూపాలని రైతులు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట

**21న నూతన విగ్రహ శోభాయాత్ర**





**ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 21 శుక్రవారం నుంచి 23 ఆదివారం వరకు జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం నుంచి శోభాయాత్రగా పంచముఖ హనుమాన్ విగ్రహాన్ని వేలాది భక్తుల తో తీసుకెళ్లి ప్రాణప్రతిష్ట చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట వాస్తవ్యులు యజుర్వేద ప్రవీణ స్మార్త విశిష్ట క్రమాంత స్వాధ్యాయ భాష్యంత విధ్వంసులు జాగర్లపూడి వీరభద్ర శర్మ సర్వ అధ్యక్షతన స్థానిక వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆచార్వతంలో వాళ్ల వైదిక బృందం చేత కార్యక్రమాలు ప్రారంభించబడతాయని తెలిపారు. 21న మహాగణపతి పూజ పుణ్యావచనం మాతృక పూజ పంచగవ్యప్రాసనం రక్షాబంధనం దీక్షారాధన వృత్తి వరణం యాగశాల ప్రవేశం వాస్తు యాగం కూష్మాండ హోమం యాగశాల సంస్కార అంకురారోపణ అఖండ దీపస్థాపన నవగ్రహ క్షేత్రపాలక భైరవ సర్వతోభద్ర మండల అవా హనలు.

బ్రహ్మ కుంభ స్థాపనలు నవగ్రహ యజ్ఞము కూటిర హోమము జలాధివాసము హారతి మంత్రపుష్పం జరుగుతుందన్నారు 22 శనివారం ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ స్థాపిత దేవత పూజ మూల మంత్ర హోమాలు ప్రతిష్ట మూర్తికి స్వప్న నవనిధి ప్రసాద వాస్తు ధాన్యాధివాస పల పుష్ప షయ్యదివాసములు 23 ఆదివారం చివరి రోజు గణపతి పూజ కర్మణా పుణ్య వాచనము స్థాపిత దేవత మూల మంత్ర హోమాలు ప్రాణప్రతిష్ట దిక్పాలక క్షేత్ర పాలకబలి పూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయని వివరించారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పంచముఖ హనుమాన్ కరుణాకటాక్షాలకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ కోరుతుంది.

# సోమక్షత్రియ మహిళా సంఘ సమావేశం



**ఖానాపూర్ నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ శ్రీ సోమవంశియ సహస్రార్జున క్షత్రియ (పట్కరి/ఖత్రి)జ సమాజ్) సంఘం ఆత్మీయ కలయిక సమావేశాన్ని బుధవారం నిర్వహించుకున్నారు ప్రతి సంఘం బలోపేతం కావడానికి మహిళా సంఘాలు ముందుకు రావాలని, సమస్యలను కలిసి కట్టుగా నివారించుకోవాలని అన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడ్తే కఠిన చర్యలు

**- సోషల్ మీడియా వినియోగ దారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**



**నిర్మల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఈరోజు సోషల్ మీడియా వేదికలపై ఎవరైనా అనుచిత లేదా గౌరవం దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసినా, అలాంటి ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సోషల్ మీడియాను వినియోగించే ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా వినియోగించాలి. వ్యక్తులు, ప్రభుత్వ సంస్థల, మహిళలు, చిన్నారులు, వర్గాలు, ధార్మిక భావాలు, ప్రభుత్వ అధికారులు మొదలైన వారిపై అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు లేదా అపోహలు పుట్టించే పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.ఎవరైనా తప్పుడు వార్తలు పెట్టిన లేదా ఒకరి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారు శిక్షార్హులే అని హెచ్చరించారు.సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద పోస్టులు గమనించినప్పుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలియజేశారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

**- ప్రైవేట్ విద్యాసంస్థలు అవకాశం కల్పించాలి**

**- పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్**



**నిర్మల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలలో పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా పిల్లలకు పూర్తిగా ఉచిత విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ నుంచి జీవో ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు పరచడం లేదు. దీనిపైన డివో దృష్టి సారించి వారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పత్రిక విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందించలేకపోవడం చాలా బాధాకరమని సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే పత్రిక విలేకరుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని సమాజ అభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రధానమైనదని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉండి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టు పిల్లలకు వంద శాతం రాయితీతో పూర్తిగా ఉచిత విద్యను అందించాలని కోరుతున్నాం.

## యోగతో ఆరోగ్యానికి మేలు

**- యోగ ఆయుష్ నీ పెంచుతుంది - యోగ ఇన్స్ట్రక్టర్ యోగీత**





**బోథ్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠశాలలో సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత విద్యార్థులకి యోగ ప్రాముఖ్యత, యోగ చేయడం వల్ల కలిగి ఉపయోగాలను గూర్చి బుధ వారం వివరించారు.

అనంతరం విద్యార్థులచే యోగ ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల అంతర్లీనంగా దాగి ఉన్న నిగూఢ శక్తులను బయటికి తీయొచ్చు అని, శారీరక మానసికంగా దృఢత్వం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే అను నిత్యం యోగ సాధన చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షెహనాద్ బాను,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025పై సూచనల సేకరణ

**కేవీకే బెల్లంపల్లి ఆధ్వర్యంలో రైతు వేదికలో ప్రత్యేక సమావేశం**



**కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** అసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని దుర్గా నగర్ రైతు వేదికలో కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025పై అవగాహన కల్పిస్తూ, రైతులు-విత్తన ఉత్పత్తిదారులు-వ్యాపారుల నుండి సూచనలు సేకరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కేవీకే బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ప్రసూన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రాఫ్ట్ సీడ్ బిల్-2025లో ప్రతిపాదించిన నిబంధనలు, సంస్కరణలు, రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తన రంగ అభివృద్ధికి ఎలా దోహదపడతాయనే అంశాలను వివరించారు. రైతులు, ఎఫ్‌పిఒలు, విత్తన ఉత్పత్తిదారుల నుండి వచ్చిన విలువైన సూచనలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఏ డి ఏ,మనోహర్, వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి సుప్రజతో పాటు వివిధ మండలాల ఏవోలు, ఏఈవోలు కేవీకే బెల్లంపల్లి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. %ఆఖ% కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల విడుదల కార్యక్రమం అదే వేదికపై కేవీకే బెల్లంపల్లి ఆధ్వర్యంలో %ఆఖ% కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా %ఆఖ% కిసాన్ పథకం ప్రాముఖ్యత, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న నాణ్యమైన విత్తనాలు, యాసంగి పంటల సాగు పద్ధతులు మరియు జాగ్రత్తలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి,



కేవీకే సమన్వయకర్త డా.ప్రసూన, %జుఈజు% మనోహర్, %ఖజుం% రామకృష్ణ, హార్టికల్చర్ అధికారి సుప్రజ, ఇఫ్కో ఏరియా మేనేజర్ వికాస్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను, డీలర్లు అలాగే పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ



**జన్నారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందెల బెంజిమెన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చలో ఢిల్లీ కరపత్రాలను అంబేద్కర్ విగ్రహం ముందట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే హాలో మాల చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీయడానికి, రాజ్యాంగ విరుద్ధమైన జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పున సమీక్షించడానికి, అంతేకాకుండా 12 డిమాండ్లను సాధించడానికి ఈ సభ ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ఈ సభకు మాలలు ఓఎద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు బంద దేవేందర్, అక్కవత్తుల దేవయ్య, పిట్ట రాజారావు, నరసయ్య, తిరుపతి, శంకర్ ,అమృత రావు, రాజన్న, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మండల యువకుడు మృతి

**- ఒకరికి తీవ్ర గాయాలు - పరామర్శించిన జాన్సన్ నాయక్**



**జన్నారం,నవంబర్19(ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ శివారు లో జరిగిన రోడ్డు ప్రమాదం లో మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రాంటెంకి సిద్ధార్థ్ (20) అనే విద్యార్థి మృతి చెందాడు.మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సిద్ధార్థ్ హైదరాబాద్‌లో బీ టెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మంగళవారం రాత్రి సిద్ధార్థ్ పని మీద బైక్ పై వెళ్తుండగా షాద్ నగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో డీ కొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న పోనకల్ గ్రామానికి చెందిన ఆగడు రోహిత్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు చికిత్స పొందుతున్న ఆయనను ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య ఝాన్సన్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. మహమ్మదాబాద్ కు చెందిన రాంటేంకి శంకర్, అమృత దంపతులకున్న ఇరువురు సంతానం లో మృతుడు సిద్దార్థ్ చిన్నవాడు.



# ఉమ్మడి ఆదిలాబాద్ టీఆర్‌పీ నూతన కమిటీల సారథుల కృతజ్ఞతా భేటీ



**మంచిర్యాల ,19,నవంబర్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ) వ్యవస్థాపకులు, అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి శంకర్ గౌడ్ ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓదెలు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజును, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన నూతన సారథులు బుధవారం, నవంబర్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినందుకు గాను, నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ రాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. **పార్టీ బలోపేతానికి ఉద్బోధన :** ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , కొమ్ముల ప్రవీణ్ రాజు లు నూతనంగా ఎన్నికైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలనుద్దేశించి మాట్లాడుతూ, "తెలంగాణ రాజ్యాధికార పార్టీ కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో కష్టపడాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సంస్థాగతంగా పార్టీని మరింత పటిష్టం చేసి ముందుకు నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ముఖ్య సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు చంద్రశేఖర్ , లింగం యాదవ్ తదితరులు ఉన్నారు.ఈ భేటీతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు కొత్త దిశానిర్దేశం లభించింది.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**జన్నారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత విప్లవము, పేదరిక నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మహనీయురాలు భారతదేశ తొలి మహిళా ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,, అజ్మీర నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, టేకుమట్ల పంకజ, లక్ష్మి, షాహిన్ ఫాతిమా, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, దుర్గం గంగాధర్, హన్మంత రావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ షాకీర్ అలీ, రాహుల్ యాదవ్, బాదావత్ శేషురావు, బోడ రవి నాయక్, అబ్దుల్ ముజ్జు, కస్తూరి భూమన్న, కటుకూరి రమేష్, కంప సుధీర్ కుమార్, జిలకర గంగన్న, యాతం నాగేష్, గట్టయ్య, జెల్ల బాపు, గాజుల సత్తయ్య, ఆరె శిరీష్ కుమార్, చంద్రయ్య అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చేసి రహదారి ఏర్పాటు చేయాలని వినతి



**జన్నారం, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలో ఉన్న రామాలయం, అయ్యప్ప, సాయిబాబా దేవాలయాలకు వెళ్ళడానికి జన్నారం, వినాయక్ నగర్ మరియు ఇతర కాలనీ వాసులు వెళ్లడానికి రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని కావున ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయం నుండి రామాలయం వరకు సర్వే చేసి రహదారి ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం రోజున వినాయక్ నగర్ వాసులు తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమంతరావు, లచ్చన్న, నోముల రాజ్ కుమార్, భరత్ కుమార్,కడార్ల నర్సయ్య, రాగుల శంకర్, కృష్ణ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన
# ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ
### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టి నిరుపేదల అభ్యున్నతికి వెన్నుదన్నుగా నిలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం వనపర్తి పట్టణం ఇందిరా పార్క్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరీబి హటావో అని నినందించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటుబడ్డారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులో తెచ్చారన్నారు. హరిత విప్లవం తీసుకొచ్చి పంటలు దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ కుటుంబం పూర్తిగా ప్రజాసేవకై ప్రాణాలర్పించారని ఆయన అన్నారు. ధీరశాలి అయిన ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రత కోసం పాటుపడిన మహిళ ఇందిరాగాంధీ
### - టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



**అచ్చంపేట నవంబర్ 19 (ప్రజా జ్యోతి )** దేశ సమగ్రత కోసం అహర్నిశలు కృషి చేసిన, భారతరత్న ఉక్కు మహిళ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటికీ ఇందిరాగాంధీ సంక్షేమ పేదల సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుంటూ,ఈ ప్రజా పాలన సంక్షేమ ఫలాలు అందిస్తూ ముందుకెళుందని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి రోజున జరుపుకునే జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా.. ప్రజలందరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియజేశారని ఆయన వివరించారు. భారత దేశంలో మాజీ ప్రధాని ఉక్కు మహిళ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి పాలన కొనసాగించడం జరిగిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, చిల్లింగ్ సెంటర్ చైర్మన్ నరసయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి వెంకట్రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత
### - ఏఎస్ఐ అరుణ్



**దామరగిద్ద నవంబర్ 19(ప్రజాజ్యోతి):** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ యజమాని డ్రైవర్ లపై బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ అరుణ్ తెలిపారు. టిప్పర్ డ్రైవర్ సవారి అశోక్ తండ్రి రాములు శేర్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి శేర్నపల్లి నుండి మొగల్మడకకు అక్రమంగా ఇసుక తరలిస్తుంటే లోకుర్తి వద్ద దామరగిద్ద పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్ సవారి అశోక్ ఓనర్ ఎమ్ శివకుమార్ గౌడ్ జాజాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏఎస్ఐ తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు









**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం అయ్యవారిపల్లి, కొప్పునూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, "రైతులు దళారులను నమ్మి మోసపోకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2400తో గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు వెన్నుదండగా నిలుస్తోంది" అని తెలిపారు. రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటను విక్రయించి నష్టాల నుంచి బయటపడాలని సూచించారు. తర్వాత కొప్పునూర్ గ్రామంలోని పెద్దనట్టు భూమి వద్ద గ్రామ రైతుకమిటీ సభ్యులు, గ్రామ ప్రజలతో మంత్రి జూపల్లి సమావేశమై మాట్లాడారు. "116 ఎకరాల పెద్దనట్టు భూమి కొప్పునూర్ గ్రామ ప్రజల సమిష్టి ఆస్తే. ఎవరూ అపోహలు నమ్మవద్దు. కేసులను రెవెన్యూ అధికారుల నివేదికల ఆధారంగా కోర్టు కొట్టి వేసింది. భూమి హక్కు పూర్తిగా గ్రామానిదేనని కోర్టు తీర్పు ఇచ్చింది" అని మంత్రివర్యులు స్పష్టం చేశారు. అలాగే పెద్దనట్టులో రైతులకు ఉపయోగకరమైన వ్యవసాయ గోదాములను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ రైతుకమిటీ సభ్యులు, ప్రజలపై ఉన్న కేసులను కోర్టు పరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సింగిల్ విండో చైర్మన్ బగ్గరి నరసింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెబ్బేటి రామచంద్ర రెడ్డి, మండల సీనియర్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీచ్‌పల్లి యాదవ్, మాజీ జెడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్, శ్రీలత రెడ్డి, మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, వడ్డేమాన్ బీచ్చన్న సీఈఓ నాగరాజ్ సిబ్బంది తదితరులతో పాటు రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వనపర్తిలో రెండేళ్ల అభివృద్ధిపై శ్వేతా పత్రంకు మేము సిద్ధం..!

పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన
అభివృద్ధిపై శ్వేత పత్రంతో చర్చకు రండి..
- పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి పేరు మార్చుకోవడం సిగ్గుచేటు
- జిఓ లు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు
- అవినీతి పరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత
- నోరు మెదుపని అవినీతి తిమింగలాలు
- బహిరంగ సవాలు విసిరిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి











**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టిన ఇప్పటివరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం సిగ్గుచేటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉక్కు మహిళ, భారత దేశపు తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ దేశ అభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ఆమె జయంతి సందర్భంగా మనందరం ఇందిరా గాంధీ ఆశయ సాధనాల కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన గౌరవ మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటినా ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేసి కేవలం ఆట బొమ్మలుగా మార్చారని ఆయన అన్నారు. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నిర్మించి ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ దేనిని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలైన జూబ్లీహిల్స్ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపని, కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయనీ ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళల ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, విద్యార్థులకు 42 శాతం మెస్ చార్జీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు ఈ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తారని చెప్పానని నేటికీ అదే తరహాలో పనిచేస్తున్నానని ఎక్కడైనా ఏదైనా లోపం ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పథకాల అమలులో అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎక్కడైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ య్య, శంకర్ నాయక్, తిరుపతయ్య గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన ఇందిరమ్మ
### - డీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి - పాలమూరులో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ





**మహబూబ్ నగర్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిరస్మరణీయమైన కృషి చేశారని డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్ టాకీస్ చౌరస్తాలో బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉక్కు మనిషి ఇందిరాగాంధీ అని పేర్కొంటూ, దేశ అభివృద్ధి కోసం ఆమె చేపట్టిన సంస్కరణలు భారత రాజకీయ చరిత్రలో విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయని తెలిపారు. రాజభరణాలు రద్దు చేయడం, బ్యాంకులను జాతీయం చేసి ప్రజా సంక్షేమం దిశగా విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ఇందిరాగాంధీ నాయకత్వ లక్షణాలనికి నిదర్శనమని అన్నారు. సామాన్యులకు బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన మహానీయురాలు ఇందిరాగాంధీ అని గుర్తుచేశారు. భూమి హక్కుల చట్టాన్ని అమలు చేసి పేదలకు భూములను పంచిన ఘనత కూడా ఇందిరాగాంధీదేనని పేర్కొన్నారు. పేదల పెన్నిది ఇదిరమ్మ అని, ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, ఎన్.పీ. వెంకటేశ్, మన్నె జీవన్ రెడ్డి, ఎం. సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, అరవింద్ కుమార్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, అజ్మత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి..
### - ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని విజయవంతం చేయండి - జిల్లా కలెక్టర్ విజేందర్ బోయి



**మహబూబ్‌నగర్, 19 నవంబర్ 2025 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన "మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి" కార్యక్రమం కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ఘనవిజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజేందర్ బోయి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడారు. ప్రతి గ్రామంలోని ప్రతి మహిళకు చీర అందేలా చర్యలు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించేలా పూర్తి కార్యాచరణ పట్టికను తక్షణం సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో పంపిణీ జరుగాలన్నది ప్రభుత్వ ఆదేశమని, ఈ ప్రక్రియలో ప్రజా ప్రతినిధులందరికీ ముందస్తు సమాచారం ఇవ్వడం తప్పనిసరి అని వెల్లడించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు ఐక్యతతో ఉండి ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

**వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**

వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి కీలక అంశాలను వివరించారు: ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ ప్రారంభించాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం, దీనిలో భాగంగానే ఈ నిర్ణయం. ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి నియమించాలి. మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో విడతల వారీగా పంపిణీ నిర్వహించాలి. పండగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలి. స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు రూ. 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు, మహిళలే బస్సులను నడపే విధంగా చర్యలు తీసుకున్నాం. యూనిఫాం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించడంతో వారికి రూ. 30 కోట్ల ఆదాయం అందింది. 'అమ్మ ఆదర్శ పాఠశాల' పనుల్లో రూ. 554 కోట్ల విలువైన వాటిని మహిళా సంఘాలకు ఇచ్చాం. పెట్రోల్ పంపులు, సోలార్ యూనిట్లు, పాడి కొనుగోలు - మొత్తం 80 కోట్ల ఆదాయం కల్పించాం. శిల్పారామం వద్ద 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో చర్చలు జరుగుతున్నాయి. జాతీయ - అంతర్జాతీయ స్థాయిలో మహిళల ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావటమే లక్ష్యం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యం. చీరల పంపిణీ పారదర్శకంగా జరగాలి. ఈ డేటా భవిష్యత్తులో మరిన్ని పథకాలకు ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు కొనసాగుతుంది. పట్టణాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీ జరుగుతుంది. వివాదాలకు తావు లేకుండా కార్యక్రమం పూర్తి చేయాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నిఖిల, జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, స్వయం సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎస్సై నాగరాజును ఘన సన్మానంతో పలకరించిన శ్రీశైలం 98 జీఓ నిర్వాసితులు



**చిన్నంబావి నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలానికి ఇటీవలే నూతన ఎస్సైగా నియమితులైన ఏ. నాగరాజును శ్రీశైలం 98 జీఓ నిర్వాసితులు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా ఘనంగా సన్మానించారు. కొత్త పదవిలో ప్రజలకు మరింత సేవలు అందించాలని, పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాలని నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండల శాంతి భద్రతలను కాపాడేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితుల ఉమ్మడి జిల్లాల గౌరవ అధ్యక్షులు పెబ్బేటి నారాయణరెడ్డి, ఎస్. శ్రీనివాసులు, వెంకటంపల్లి నరసింహ, విష్ణు సాగర్, షబిర్ అలీ, రాజు శెట్టి, మద్దిలేటి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవసరమైన ప్రతి చోట మౌలిక వసతులే మా లక్ష్యం

## ఎమ్మెల్యే నాగరాజు



హసన్‌పర్తి,నవంబర్-19(ప్రజాజ్యోతి) : విలీన గ్రామాల అభివృద్ధే మా ధ్యేయం. ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తాం. మీ సమస్యలు విని పరిష్కరించడమే నా బాధ్యత. మీ ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తాను అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని చింతగట్టు గ్రామ స్మశాన వాటికలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు 18 లక్షల రూపాయలతో నేడు ఎమ్మెల్యే నాగరాజు శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.గ్రామదేవతలు పోచమ్మతల్లి, ఎల్లమ్మతల్లులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

"ప్రజలకు అవసరమైన చోట సదుపాయాలే ప్రాధాన్యం" : ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ: "ప్రజల జీవనాధారంలో స్మశానవాటికలు కూడా ఒక ప్రధాన భాగం. ఇక్కడికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నీరు, వెలుతురు, కూర్చునే సదుపాయం, షెడ్లు, మరుగుదొడ్లు వంటి అన్ని మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేస్తాం. ఈ రోజు ప్రారంభించిన 17 లక్షల రూపాయల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తవుతాయి. ప్రజల సమస్యలు విని పరిష్కరించడం నా బాధ్యత. మీ ఆశీర్వాదాలతో మరింత అభివృద్ధి కోసం శ్రమిస్తాను" అని అన్నారు.చింతగట్టు స్మశానవాటికలో శుభ్రత, వెలుతురు, నీటి సదుపాయం, సమావేశశాల తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు గౌరవప్రదమైన అంతిమక్రియలు జరిగేలా అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం. పట్టణం-గ్రామం అన్న తేడా లేకుండా అభివృద్ధి ప్రతి ఇంటికీ చేరే వరకూ మా కృషి కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కిట్స్ వరంగల్ కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

హసన్‌పర్తి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : కాకతీయ విశ్వవిద్యాలయం గ్రంథాలయ శాస్త్ర విభాగ అధ్యాపకులు ప్రొఫెసర్ వేదాంతం కృష్ణమాచార్య చేతుల మీదుగా దీపప్రజ్వలనతో కిట్స్ వరంగల్ కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల నేపథ్యంలో కిట్స్ కేంద్ర గ్రంథాలయం ఈ ప్రదర్శనను నిర్వహించింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్య అతిథి ప్రొఫెసర్ వేదాంతం కృష్ణమాచార్య మాట్లాడుతూ... విద్యార్థుల్లో చదవు అలవాటు పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర అపారమని, పరిశోధనా మనోగతం–శాస్త్రాభివృద్ధికి పుస్తకాలే పునాది అని పేర్కొన్నారు. డీన్ (అకామిక్) ప్రొఫెసర్ కె.వేణుమాధవ తెలిపారు? ఈ ప్రదర్శనలో ఇంజనీరింగ్, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికం, సాహిత్యం, పోటీ పరీక్షలు మొదలైన విభాగాలకు చెందిన వెయ్యి కన్నా ఎక్కువ నూతన పుస్తకాలను ప్రతిష్ఠాత్మక ప్రచురణ సంస్థలు ప్రదర్శించాయని తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు తాజా గ్రంథాల విశేషాలను తెలుసుకునేందుకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. గ్రంథాలయ సేవల అభివృద్ధికి సాగించిన సహకారం పట్ల డాక్టర్ కె.ఇంద్రసేనరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథపాలకుడు డాక్టర్ కె.ఇంద్రసేనరెడ్డి మాట్లాడుతూ... సృజనాత్మకత, రచనా నైపుణ్యాల పెంపుకోసం వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు చెప్పారు. విజేతలకు, పాల్గొన్న వారికి అభినందన పత్రాలను అందజేసినట్లు తెలిపారు. పుస్తక ప్రదర్శనలు విద్యార్థులను విశాల జ్ఞాన ప్రపంచానికి తీసుకెళ్తాయని, స్వయంపాఠనాన్ని ప్రోత్సహిస్తాయని, తాజా పరిణామాలపై అవగాహనను పెంచుతాయని ఆయన వివరించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రొఫెసర్లు ప్రొ. వి.రాజగోపాల్, ప్రొ. శ్రీకాంత్ పబ్బా, ప్రొ. పి. నిరంజన్ రెడ్డి, ప్రొ. ఎం. శ్రీకాంత్, ప్రొ.ఎస్.నర్సింహారెడ్డి, రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నర్సింహారావు, డాక్టర్ డి. ప్రభాకరచారి, సహ గ్రంథపాలకుడు శ్రీ ఎం.నిరంజన్, డాక్టర్ ఎం. అరుణ్‌కుమార్, టీ. రాజు, వి.సుమలత, చ.ప్రకాశ్‌తో పాటు డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.







## మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి

# ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి) : ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పైన సచివాలయం నుండి బుధవారంఅన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియ మించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి



కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్‌లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ..ఇందిరా గాంధీ మహిళా శక్తి కి నిదర్శనమని తెలిపారు. ఇందిరమ్మ పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చేపట్టారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదగడానికి మహిళలకు ఆకాశం రంగును సూచించే విధంగా నీలం రంగు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జోనా, డీపీవో లక్ష్మి రమాకాంత్, ఇతర అధికారులతో పాటు జిల్లా, మండల మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతిచెందిన మిత్రుడి కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక చేయూత



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గత నెల అక్టోబర్ లో మృతి చెందిన సయ్యద్ ఫయాజ్ కుటుంబానికి తనతో చదువుకున్న పదవ తరగతి 2003-04 శ్రీ అరవింద విద్యా మందిర్ ములుగు పాఠశాల మిత్రులు 80 మంది కలిసి రూ.1,08,000 రూపాయలు ఫయాజ్ కూతురు పేరుపై సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో జమ చేయడం జరిగింది.ఫయాజ్ మిత్రుల అభ్యర్థన మేరకు వేదవ్యాస హై స్కూల్ కరస్పాండెంట్ పోశాల వీరమల్లు ఇద్దరు పిల్లలకు ఈ ఏడాది స్కూల్ ఫీజు మాఫీ చేయడం జరిగింది.పాలంపేట నుండి వెంకటాపూర్ పాఠశాలకు వెళ్ళుటకు వ్యాన్ ఫీజు మరొక మిత్రుడు దుగ్గిరెడ్డి సురేందర్ రెడ్డి రూ.10 వేల రూపాయలు చెల్లించడం జరిగింది.పదవ తరగతి పూర్తి అయి 21ఏండ్లు గడిచినప్పటికీ బాల్యమిత్రుడి అకాల మరణం తర్వాత వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మిత్ర బృందానికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ..గతంలో మరొక మిత్రుడు సాక్షి రిపోర్టర్ భూక్య సునీల్ మృతి చెందిన సమయంలో వారి సునీల్ కుటుంబానికి రూ.1,36,000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని,రానున్న రోజుల్లో మిత్రులకు వీలైనంత సాయం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఎప్పుడు ఏ కార్యక్రమం చేపట్టిన నమ్మకంతో సహకరిస్తున్న 2003-04 పదవ తరగతి బ్యాచ్ శ్రీ అరవింద విద్యా మందిర్ మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మలిశెట్టి స్వాతి,సిరివెన్నెల, అన్నం మోహన్ కుమార్, దేవ రాజ్, విక్రమ్ రాజ్,తిరుపతి, రాజన్న,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి నూతన ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



హసన్‌పర్తి, నవంబర్ 19 (ప్రజా జ్యోతి) : హసన్‌పర్తి మండలానికి కొత్తగా నియమితులైన ఎమ్మార్వో కిరణ్‌కుమార్‌ను స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బండి రజినీకుమార్, యువజన విభాగ అధ్యక్షులు భగవాన్‌రెడ్డి, నాగారం మాజీ సర్పంచ్ అరుణ్, జయగిరి మాజీ సర్పంచ్ రాజు, శ్రీవారి సేవా దళం నాయకుడు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

## - జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్

హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి) : వయో వృద్ధులను మనందరం గౌరవించుకోవడం బాధ్యత అని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) వై.వి. గణేష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం( ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఓల్డర్ పెన్షనర్స్ )ను జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డీఆర్వో వై. వి.గణేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. వయో వృద్ధులను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ సెంటర్స్ ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాదరణ గురవుతున్న వయోవృద్ధుల కొరకు ఓల్డేజ్ హోమ్స్ ఉన్నాయని, అలాగే తల్లి తండ్రులని పట్టించుకోని వారి పిల్లలపైన తల్లి తండ్రుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్డీవో ట్రిబ్యునల్ ద్వారా వయో వృద్ధులను పట్టించుకోని పిల్లల నుండి రూ. 10 వేల వరకు నెలవారి మెయింటెనెన్స్ ఖర్చులకు వయో వృద్ధులకు ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, అడిషనల్ డిఎంహెచ్ వో మదన్ మోహన్ రావు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, సీడీపీఓలు విశ్వజ, స్వరూప, ఉమ, సూపర్వైజర్స్, ఎఫ్ ఆర్ వో రవికృష్ణ, ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ అనితా రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్, డిజేబుల్ హాస్టల్ వార్డెన్ శ్వేత, ఉష, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ తేజశ్వి, రజిత, రాజేష్,స్టాఫ్ నర్స్ సుమలత ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ ప్రభాకర్ రెడ్డి, రామమూర్తి, నర్సయ్య,నర్సింహులు, సమ్మయ్య, అసోసియేషన్ దేవాచారి,యుగేందర్, రాజేందర్, పీఎల్ఎన్ రావు, తదితరులు పాల్గొన్నారు.






# స్కై కాలేజ్ అధిక ఫీజులకు అడ్డుకట్ట

## - పేద విద్యార్థులకు న్యాయం చేయించిన హనుమకొండ ఆర్టీఐ టీం



హనుమకొండ 19 నవంబర్ (ప్రజాజ్యోతి) : స్కై కాలేజ్‌లో అధిక ఫీజుల వసూళ్ల పేరుతో జరుగుతున్న అక్రమాలకు హనుమకొండ జిల్లా ఆర్టీఐ టీం అడ్డుకట్ట వేసింది. కోడారి ఉదయ్ కిరణ్, కేశోజు నాగరాజ్ అను ఇద్దరు పేద విద్యార్థులు పూర్తి ఫీజులు చెల్లించినప్పటికీ, టీసీ కోసం వెళ్లగా "ఇంకా ఫీజులు బకాయి ఉన్నాయి" అంటూ యాజమాన్యం టీసీ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ అన్యాయంపై బాధిత విద్యార్థులు ఉదయ్ కిరణ్, నాగరాజ్ ఆర్టీఐ టీంని సంప్రదించడంతో వెంటనే స్పందించిన ఆర్టీఐ టీం కాలేజీ యాజమాన్యాన్ని ప్రత్యక్షంగా సంప్రదించి సమస్యను పరిష్కరించింది. కాలేజ్ యాజమాన్యం సమక్షంలోనే విద్యార్థులకు టీసీ ఇవ్వవలసిందిగా కాలేజీని ఒప్పించి న్యాయం చేయించారు.పేద విద్యార్థులకు ఏ విధమైన అన్యాయం జరిగినా ముందుండి పోరాడుతామని ఆర్టీఐ టీం పేర్కొంది. ఈ కార్యక్రమం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూరా స్రవంతి మార్గదర్శకత్వంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మీసాల విజయ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొంగంటి రాజ్ కుమార్ ఇంచార్జ్ జనగాని నాగరాజ్ జిల్లా అధికార ప్రతినిధి అరవింద్ తదితర ఆర్టీఐ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట నవంబర్ 19 ప్రజాజ్యోతి : దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి ఇందిరాగాంధీ చిత్రపటానికి మాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రజల సౌకర్యార్థం బ్యాంకులను జాతీయకరణం చేసి జాతికి అంకితం చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి భూమిలేని వారికి భూమి పంచి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి, నిమ్మల రమేష్, బాసని మార్కండేయ, బాసని రవి, మారపల్లి కట్టయ్య, పలుపదాసు వెంకటరమణ, ఎండి రఫీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్ర ప్రారంభం





పరకాల, నవంబర్ 19, (ప్రజా జ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది వేడుకల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాతా శనివారం పరకాలకు చేరుకుంది. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారత గడ్డపై 100 ఏళ్లు పూర్తి చేసుకుంటోందని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం తొలి నినాదం పెట్టిన పార్టీ సిపిఐ అని, తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాది మంది ప్రాణత్యాగాలు చేశారని, మూడు వేల గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాల భూమి పంచడం పార్టీ చరిత్రలో ఘనతగతా లని అన్నారు. జోడేఘాట్ నుంచి భద్రాచలం వరకు జరుగుతున్న ప్రచార జాతా భాగంగా పరకాల వ్యవసాయ మార్కెట్‌లో సిపిఐ జెండాను తక్కలపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బస్టాండ్ వరకు బస్సు జాత నిర్వహించారు. 2025 డిసెంబర్ 26న చలో కంభం నినాదంతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



నల్లబెల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధి కోసం తీసుకున్న ప్రజాహిత నిర్ణయాలు, దూరదృష్టి, కఠిన నాయకత్వం నేటికీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్, మార్కెట్ డైరెక్టర్ జ్యోతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, వీఎఫ్‌జీ చైర్మన్ శ్రీనివాస్, మండల కార్యదర్శి జెట్టి రామూర్తి,నాయకులు బత్తిని మహేష్, ఎరుకల రవీందర్, బుంపల్లి శ్రీనివాస్, దూలపెల్లి రవీందర్ రావు, జరప్పుల రమేష్, వక్కల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా కొనసాగుతున్న కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులు

## కొండాయి బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





ఏటూర్ నాగారం నవంబర్ 19 ప్రజాజ్యోతి : మండలంలోని కొండాయి గ్రామంలో 16 కోట్ల నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని,నాణ్యత ప్రమాణాలు పాటించి చేపడుతున్నారని,బ్రిడ్జి నిర్మాణం అతి త్వరలో పూర్తయి ప్రజల సమస్యలు తీరనున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంత్రివర్యులు ధన సరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం మండలం, కొండాయి బ్రిడ్జి నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్బంగా చిటమట రఘు మాట్లాడుతూ కొండాయి బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ వతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి చేయవలసిందిగా కోరినారు. అదేవిధంగా బ్రిడ్జి పనులు డే అండ్ నైట్ నడుస్తున్నాయని, కాంట్రాక్టర్ కూడా బ్రిడ్జి పనులను నాణ్యతతో చేస్తున్నారని, ఎండాకాలం వరకు పనులన్ని పూర్తి అవుతాయాని అన్నారు. అదేవిధంగా మేడారం జాతరకు చిన్నబోయినపల్లి టూ మేడారం వరకు భక్తులు వెళ్ళుటకు కొండాయి వాగు పై 50 లక్షల రూపాయలతో రోడ్ల నిర్మాణం కొరకు మంత్రి సీతక్క మంజూరు చేయించారు టెండర్ కూడా పూర్తయిందని రెండు రోజులలో రోడ్డు పనులు చేస్తారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్ర సీతక్క అధికారులతో ఇప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. అతిత్వరలో శాశ్వతంగా కొండాయి ప్రజల సమస్యలు తీరనున్నాయని ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, జిల్లా నాయకులు డబ్బకట్ల సత్యనారాయణ,గంపల శివకుమార్, ఉప సర్పంచ్ మహేష్ సర్దార్, ఠాగూర్,తిప్పనాపెల్లి రవీందర్,కమలక్క ,తాటి పార్వతీర్, కౌసల్యా సుదర్శన్,మహేష్,నాగార్జున్, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27న చెరువుగట్టులో బహిరంగ వేలం

**- ఈవో సల్వాది మోహన్ బాబు**

**నార్కట్ పల్లి, నవంబర్ 19 ( ప్రజా జ్యోతి):**
చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వివిధ హెచ్ -1, ఎల్-1 వేల హక్కులను పొందుటకు ఈనెల 27న ఉదయం 11 గంటల నుండి గుట్టపైన వేలం వేయనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. తలనీలాలు, పాదరక్షలు భద్ర పరచడం, పువ్వులు, బ్రేడ్లు సప్లై టికెట్ బుకింగ్ చేయుట, బ్రహ్మోత్సవాల ప్రచార రథాల ఏర్పాటు మండపానికి పూల అలంకరణ, తదితర హక్కులకు వేల వేనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**ఆలేరు నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని ఇందిరాగాంధీ భవనం ముందు భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, జూకంటి సంపత్ ,కల్వకుంట లోకేష్, పాము అనిత, పరంజ్యోతి, తుంగ కుమార్, నాగరాజు, విక్రమ్, తిరుపతి, వెంకటేష్, భాస్కర్ ,సిద్ధులు , రామస్వామి, శ్రీధర్, సాయినాథ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కోవెలలో కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి ,నవంబర్ 19 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ



నలభైనాల్గవ (44) రోజు సుమారుగా 225 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. బుధవారం అన్నదాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు వేణుమాధవ్ రెడ్డి,అనూష మరియు జతిన్ రెడ్డి,మహిక పద్మ వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య,అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, యరసాని కుమార్,కక్కిరేణి ప్రభాకర్,యత్తపు యశ్వంత్, వేనేపల్లి రవి,పి. నరసింహారావు, ఐతనబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19, (ప్రజాజ్యోతి) :**
సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో తండ్రి లేని పేద చిన్నారుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ రాష్ట్ర నేత చలమల్ల కృష్ణారెడ్డి లక్ష రూపాయలను అందజేశారు. చిమిర్యాల గ్రామంలో బొడిగే రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆరోజు ఆ కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇద్దరు చిన్న పిల్లల భవిష్యత్తు కోసం మరో లక్ష రూపాయలను అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం కాంగ్రెస్ కార్యకర్తలతో లక్ష రూపాయలను చెక్కు రూపంలో చిన్నారుల కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పేద కుటుంబాలకు చలమల కృష్ణారెడ్డి అండగా ఉంటారని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలువేరు నరసింహ, మాజీ ఉప సర్పంచ్ మైలారం రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెక్క నరసింహ, బైకని నరేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అంది నరేష్ యాదవ్, మీనుగు గోపాల్, బోయిని నరసింహ, చిలువేరు జున్ను, చింతల లింగస్వామి, ఏపూరి శివయ్య, దుర్గం ముత్యాలు, పెద్దగోని వెంకటేష్, పెద్దగోని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# పందుల దాడిలో వరి పంటను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

### బహిరంగ ప్రదేశాలలో పందుల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలి

**ఆలేరు నవంబర్ 19 ( ప్రజా జ్యోతి)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీ



ప్రాంతంలో పందుల దాడిలో వరి పొలం నష్టపోయిన ప్రాంతాన్ని సిపిఎం నాయకులు వరి పంటలు పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్ మోరిగాడి రమేష్ లు మాట్లాడుతూ పట్టణంలోని కాటమయ్యబస్తీలో చిన్నం రాములు తనకున్న రెండు ఎకరాల భూమిలో ఒక ఎకరం చేతికి వచ్చిన వరి పంటను గత రెండు రోజుల్లో పందులు నామరూపాలు లేకుండా తినేశాయని కనీసం వడ్ల గింజ సైతం పొలంలో కనిపించని పరిస్థితి ఉందని చిన్నం సాయిలు తన ఆవేదన వెలగకుతూ కన్నీరు పెట్టినట్లుగా వారు తెలిపారు. వరి పక్కనే ఉన్న పత్తి పంటను సైతం పందులు నాశనం చేశాయని చిన్నం రాములు పొలంతో పాటు మోరిగాడిశ్రీను జలంధర్ వల్లపురెడ్డి సాయిరెడ్డి మోరిగాడి బాలయ్య ఘనగాని మల్లేష్ రాజబోయిన జలంధర్ లకు సంబంధించిన దాదాపు పది ఎకరాల వరి పంటను పందులు నాశనం చేసినట్టు వారు తెలిపారు రైతులకు జరిగిన అన్యాయాన్ని స్థానిక తహసిల్దార్ ఆంజనేయులు గారికి విన్నవించి వరి పొలం నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి అనేక విధి వైపరీత్యాలకు తట్టుకొని పంట చేతికి వచ్చిన సమయంలో నష్టపోవడం రైతులు తీవ్ర ఆవేదన గురవుతున్నారని పందుల సమస్యను పరిష్కరించాలని పందులు యజమానులను పిలిచి వారిని బహిరంగ ప్రదేశంలో పందుల పెంపకంపై నివారించాలని గతంలో అనేకసార్లు అధికార దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు నిమ్మకు నినెత్తినట్లు ఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని



ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంట నష్టపోయిన పొలాలను పరిశీల చేసి రైతులకు నష్టపరిహారం ప్రభుత్వంచెల్లించాలని లేనియెడల బహిరంగ ప్రదేశంలో పందులను పెంచుతున్న వ్యక్తుల నుండి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వద్దేమాన్ బాలరాజు, మోరిగాడి మహేష్, మరిగాడి బాలయ్య, కావడీ రామచంద్రయ్య ,మరిగాడి అంజయ్య, జలంధర్, రామచంద్రయ్య, మధు, గాదు అంజయ్య ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళలు ముందడుగు ఫ్యాషన్ డిజైనింగ్ షాప్ ప్రారంభోత్సవం

### మహిళలకు అండగా ప్రభుత్వం కోదాడలో కొత్తగా తెరుచుకున్న 'సరిత ఫ్యాషన్'

**కోదాడ టౌన్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):**
ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మనిర్భరతను పెంపొందించేందుకు కోదాడ పట్టణంలోని తిరుమల హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సరిత ఫ్యాషన్ డిజైనింగ్ మున్సిపల్ కమిషనర్ రమాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. "మహిళలు ముందుకు వస్తే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ప్రాంతీయ మహిళల్లో ఉత్తేజాన్ని నింపింది నమిత



మెప్మా మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు సోమపంగు సైదమ్మ



ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఈ షాప్ ప్రారంభోత్సవంలో సీఓ వెంకన్న, డాక్టర్ ప్రమీల, అర్చన, చంద్రిక, జ్యోతి, అరుణ, పర్వీన్, దుర్గ, ధనలక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అన్ని రకాలుగా అభివృద్ధి సాధ్యమవుతుంది

**ఇందిరాగాంధీ లాగా విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలి**

**విద్యార్థుల మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**ఘనంగా 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**నల్గొండ నవంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
చదువుతోనే అన్ని సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహిస్తున్న 58 వ "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో" భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వర్గీయ భారత ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
అనంతరం విద్యార్థినులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఇందిరాగాంధీ ప్రధాని అయ్యారని, పేద ప్రజల సంక్షేమానికి "గరీబి హఠావో" నినాదాన్ని తీసుకువచ్చారని, ఆమెకు అనేక భాషలలో ప్రావీన్యురాలని, తండ్రి జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయినప్పటికీ ఆమె స్వయంగా కష్టపడి ప్రధానమంత్రి అయ్యారని, ఇందిరాగాంధీ లాగా కష్టపడి చదివి సమాజంలో మంచి స్థానానికి రావాలని ఆమె విద్యార్థినిలకు







పిలుపునిచ్చారు. చదువు ద్వారానే ఇవన్నీ సాధ్యమవుతాయని, ఏదైనా సాధించాలనే తపన, కోరిక ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, చిన్నప్పుడు కష్టపడితే పెద్దయ్యాక సంతోషంగా ఉంటారని, గొప్ప ఆలోచనలు, కష్టాలు ఎదుర్కొనే మనస్తత్వం కలిగి ఉంటే తప్పనిసరిగా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు. మనసుకు ఎంతో శక్తి ఉంటుందని, మనసులో ఏమనుకుంటే అది సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రస్తుత భవనం సరిపోనందున గతంలో ఉన్న టౌన్ హాల్ స్థానంలో బాలికలకు,బాలురకు వేరు వేరుగా ప్రత్యేకంగా ఫ్లోర్లు నిర్మించి అక్కడ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని, ఇందుకు సంబంధించిన పూర్తి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం. ఆఫీస్ ఖాన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, నల్గొండ జిల్లా కేంద్ర గ్రంథాలయ ప్రస్తుత భవనం సరిపోనందున కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ బాలమ్మ, బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్తినిలకు బహుమతులు అందజేశారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా మెన్స్ డే

**రామన్నపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి:**
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఇంటర్నేషనల్ మెన్స్ డే వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు రషీద్, శ్రీనివాస్, సత్తయ్య, మల్లేష్, ఆలీం, ప్రవీణ్, పునందాస్, వినోద, లక్ష్మీదేవి, మహాలక్ష్మి, కరుణ, మమత, లావణ్య, ఫారియా, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, ఉమారాణి, చైతన్య, సంధ్య, బి మమత, శైలజ, అనూష, శ్వేత, పి. లావణ్య, రేణుక, కళ్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

**రామన్నపేట నవంబర్ 19 ప్రజా జ్యోతి**
మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో పట్టణ





కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్ గోదాస్ పృథ్వీరాజ్ బొడ్డు సాలయ్య సురేందర్ రావు వనం చంద్రశేఖర్ గుత్తా నర్సిరెడ్డి మొహమ్మద్ నాసర్ జెల్లా వెంకటేశం రాయిని రమేష్ కొత్తపల్లి అబ్రహం కుమార్ కోట సుధాకర్ మొహమ్మద్ అక్రమ్ మోటి రమేష్ కేశవదాసు వెంకటేశం మహమ్మద్ మన్సూర్ అలీ బొడ్డు శంకరయ్య గురుకుశివ మహమ్మద్ రిజ్వాన్ పున్న అమరేందర్ మొహమ్మద్ జానీ మేడి శంకరయ్య ఎర్ర నరసింహ బుర్రి ఉపేందర్ మొహమ్మద్ అజార్ లవణం సాయి పల్లపు రవి డేవిడ్ శేఖర్ గౌరిగే జంగయ్య ఎండి గౌస్ ఏరియా హాస్పిటల్ డాక్టర్లు వీరన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్

**నల్గొండ నవంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుల తో కలిసి ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా అవకాశాలు కల్పిస్తున్నదని, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఐక్యతతో ఉండి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అంతకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నాం. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం, ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలి, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలి, పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలి, "మహిళల ఉన్నతి– తెలంగాణ ప్రగతి– ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండి, ప్రతి ఒక్కరికి చీరల పంపిణీ సమాచారాన్ని అందించండి, స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాము, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాము, అంతేకాక మహిళలే బస్సులను నిర్వహించుకునేలా ఇందిరా మహిళా శక్తి పేరుపై మహిళా సంఘాలకు బస్సులు ఏర్పాటు చేశాము, స్కూల్స్ లో యూనిఫారం కుట్టే బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించాం, దీని ద్వారా వారికి 30 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది, 554 కోట్ల రూపాయల విలువ చేసే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించాము, మహిళా సంఘాలకు పెట్రోల్ పంపులు, సోలార్ విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా నిలబెట్టేలా చేసాము, పాడి కొనుగోలు ద్వారా 80 కోట్ల రూపాయలు అర్జించేలా చేసాం, ప్రభుత్వ కార్యాలయాలలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం, స్వయం సహాయక మహిళా సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులకు ఆన్ లైన్ మార్కెట్ కల్పించేందుకు అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది, జిల్లా కలెక్టర్లు మహిళలకు సంబంధించిన



పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా పారదర్శకంగా పంపిణీ చేయాలి, ఈ సమాచారం భవిష్యత్తులో అందించే మరిన్ని పథకాలకి ఉపయోగపడాలి, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుండి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది, మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నన్ను బట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెక్రటరీ దేవసేన తదితరులు మాట్లాడారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,ఇతర జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య బాధ్యులు, పలువురు సహాయక మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

# గ్రామాల్లో పారిశ్రామిక కాలుష్యం

- పచ్చని పల్లెలలో కాలుష్యపు చిచ్చు..?
- కాలుష్యంతో వ్యవసాయం ప్రజా ఆరోగ్యం కుంటుపడిపోయింది..?
- అధికారుల అండదండలతో పరిశ్రమల ఏర్పాటు..?



**భిక్కనూరు నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం అంతంపల్లి,జంగంపల్లి, తలమడ్ల మొదలైన గ్రామాలలో వెలసిన పరిశ్రమల నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల మరియు వ్యర్థ పదార్థాల వల్ల,ప్రజా ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా, ముఖ్యంగా వ్యవసాయ భూములు దెబ్బతిని పంట దిగుబడి రాక రైతు తన ఉనికిని కోల్పోతున్నాడు. పరిశ్రమ కోసం కేటాయించిన భూములు రైతువి,కానీ ఆ పరిశ్రమలలో పనిచేయడానికి రైతు పనికిరాడా? చేసుకోవడానికి ఉపాధి లేక,పరిశ్రమలో పనులు కల్పించమని అడిగితే ఇవ్వడంలేదని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు ఇదివరకే ఉన్నారని సాకులు చెబుతున్నారు. పరిశ్రమల నుండి వెలువడే వాయు కాలుష్యం వల్ల అనేక రకమైన ఊపిరితిత్తుల సమస్యలతో పరిసర గ్రామాల ప్రజలు బాధపడుతూ... ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ అలసిపోతున్నారు. వ్యక్తి సంక్షేమమే ప్రజా సంక్షేమం అనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఈ పరిశ్రమల పైన తక్షణమే చర్యలు చేపట్టాలని, స్థానికుల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంబీసీ పోరాట సమితి రిజర్వేషన్ రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మరియు ముఖందమ్ ఆంజనేయులు, శ్రీనివాస్,శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

# దేశ సేవలో నిలిచిన మహనీయురాలు ఇందిరా గాంధీ



**ఎల్లారెడ్డి, నవంబర్ - 19(ప్రజా జ్యోతి)** దేశానికి, పేద ప్రజలకు ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి గా ఎన్నికై దేశానికి ఎనలేని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల, స్థలాలు, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ జడ్పిటిసి గాయాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా గౌడ్, సుడ సంజీవులు, నాయక సాయిలు, నాగం శ్రీనివాస్, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ 21వ విడత నిధులు జమ






**రాజంపేట నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని రైతు వేదికలో బుధవారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధుల జమ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పీఎం కిసాన్ యోజన కింద 21వ విడత నిధులను దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి మొత్తం రూ.6,000 మూడుసార్లుగా (ప్రతి దఫా రూ.2,000) నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 11 కోట్ల మంది రైతులు ఈ పథకం ప్రయోజనం పొందారని, మొత్తం రూ.3 లక్షల 70 వేల కోట్లకు పైగా నిధులను కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాలకే జమ చేయడం రైతు సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని, అందులో పీఎం కిసాన్ అత్యంత ప్రాముఖ్యమైందని సంపత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బాలకిషన్, సొసైటీ డైరెక్టర్ కుమారి రాములు, మిల్క్ సొసైటీ డైరెక్టర్ పందరి, రైతులు పాల్గొన్నారు.

# రోటరీ పిఎఫ్ఐ ఆధ్వర్యంలో వీల్ చైర్స్, బెడ్స్ కుట్టు మిషన్ల పంపిణీ



**కామారెడ్డి రూరల్ నవంబర్ 19 ప్రజా జ్యోతి** పీపుల్ ఫర్ ఇండియా వారి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో నేడు గర్గుల్ సమీపంలోని పిఎఫ్ఐ సెంటర్ వద్ద వికలాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదే విధంగా మహిళలకు కుట్టు మిషన్స్ మరియు కంప్యూటర్ నేర్చుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్ గారు, ప్రత్యేక ఆహ్వానితులుగా టి యు ప్రొఫెసర్ లలిత గారు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జైపాల్ రెడ్డి గారు విచ్చేశారు. అతిథులు మాట్లాడుతూ రోటరీ మరియు పిఎఫ్ ఐ సంయుక్త సహకారంతో వికలాంగ పిల్లలు, మహిళలు మరియు విద్యార్థుల కోసం అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపడుతున్నామని గతంలో కూడా చాలా పంపిణీ చేసామని అదే విధంగా నేడు కూడా వికలాంగ విద్యార్థుల కోసం వీల్ చైర్స్ మరియు బెడ్స్ అదేవిధంగా మహిళా సాధికారతకై కుట్టుమిషన్లు రైతులకు టార్పాలిన్ కవర్లు అదేవిధంగా స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులు ఉచితంగా నేర్పిస్తున్నామని దీనివల్ల వాళ్ళు స్వశక్తితో పైకి ఎదగడానికి వీలు కలుగుతుందని గ్రామీణ ప్రాంత పేద మధ్యతరగతి మహిళలకు విద్యార్థులకు సహకారంగా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థినుల కోరిక మేరకు పిఎఫ్ఐ సెంటర్ వద్ద గర్గుల్ సమీపంలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటుకు కూడా డిఎమ్ దినేష్ గారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు వై. శంకర్, కార్యదర్శి కృష్ణ హరి రోటరీ సభ్యులు సుధాకర్ మరియు పిఎఫ్ఐ నుంచి అరవింద్ గారు జోసెఫ్ గారు, అనిల్, నవీన్ మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో మెరిసిన పేట్ సంగం బాలికలు




**గాంధారి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో ఈనెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి అస్మిత ఖేలో ఇండియా బాలికల అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరచి పతకాలు సాధించారు. ఈ వివరాలను వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ వెల్లడించారు.పోటీల్లో అండర్%-%26 విభాగం షాట్‌పుట్ లో ఉష ప్రథమ స్థానాన్ని దక్కించుకుని మేటి ప్రతిభను ప్రదర్శించింది. అండర్%-%14 విభాగంలోని ట్రాయాథ్లాన్ 'ఏ' కేటగిరిలో తేజస్విని తృతీయ స్థానం సాధించగా, అదే వయసు విభాగంలో ట్రాయాథ్లాన్ 'బి' లో పోటీపడిన అవంతిక కూడా తృతీయ స్థానాన్ని సాధించి పాఠశాలకు గర్వకారణమైంది.బాలికల్లో క్రీడాభివృద్ధి, శారీరక దృఢత్వం పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమం రాష్ట్రం వ్యాప్తంగా వేగంగా ముందుకెళ్తోంది. దాని భాగంగా కామారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థినులు మెరిసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

# సిద్ధ రామేశ్వర ఆలయ దర్శనానికి జిల్లా కలెక్టర్



**భిక్కనూరు నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని శ్రీ స్వయంభు లింగ సిద్ధ రామలింగేశ్వర మహా క్షేత్రాన్ని కార్తీక మాస చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం ఆలయ దర్శనానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ తో పాటు, జిల్లా అధికారులు రానున్నారని ఆలయ ఈవో పద్మా శ్రీధర్ తెలిపారు.

# మూల మలుపుల వద్ద పొంచి ఉన్న ప్రమాదం

- జంగంపల్లి నుండి తలమడ్ల వెళ్లే రహదారి వంకల తో ఉంది
- రహదారులకు ఇరువైపులా చెట్లు, పొదలుపట్టించుకోని అధికారులు?



**భిక్కనూరు నవంబర్ 19 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలంలోనీ జంగంపల్లి నుండి తలమడ్లకు వెళ్లే రహదారి ఇరువైపులా చెట్లు, పొదలతో నిండి మూల మలుపులులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలకు ఆలవాలంగా మారింది అన్నారు.ఈ సందర్భంగా ఆంజనేయులు, గోత్రాల శివ శంకర్ మాట్లాడుతూ.... మండలాల్లో సరైన పాలకవర్గాలు లేక ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లకు నష్టం వాటిల్లడమే కాకుండా,రోడ్డుకు ఇరువైపులా చెట్లు, పొదలతో నిండిపోయింది. గ్రామాల్లో సరైన పాలకవర్గాలు లేక అభివృద్ధి చెందిన తలమడ్ల ఈరోజు అత్తిగత్తి లేకుండా పోయింది.

# వాహనాల అతనికి నిర్వహించిన ఎస్సై



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్. 19** ఇందల్వాయి మండల కేంద్రంలో బుధవారం వాహనాల తనిఖీని ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వాహనదారుల ఆర్సీ, లైసెన్సులు,తనిఖీ చేశారు. ఇంటిలో నుండి ద్విచక్ర వాహనదారులు బయలుదేరినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి ప్రయాణం చేయాలని ప్రయాణికులకు సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం పట్ల భారీ జరిమానాలతో పాటు, జైలు శిక్షలు పడుతున్నందున ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి సందీప్ కోరారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్ తిరుపతి హెూంగార్డు కిషన్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# వాటర్ గ్రిడ్ పైపు లీకేజీతో తీవ్ర ఇబ్బందులు




**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 19** ఇందల్వాయి మండల మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో హైవే రోడ్ ప్రక్కనగల బైపాస్ రోడ్డు ప్రక్కన వాటర్ గ్రిడ్ పైప్ లీకేజీ కావడంతో నీరు రోడ్డు మీదికి రావడం జరుగుతుందని కాలనీవాసులు తెలిపారు. పైపు లీక్ కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. మిషన్ భగీరథ అధికారులు స్పందించి వెంటనే లీకేజీ అయిన పైపులు సరిచేసి రోడ్డు మీదికి నీరు రాకుండా చూడాలని కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



**మోర్తాడ్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డి సత్యానంద్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్లో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం సత్యానంద్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ డిఏలను బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సర్వీస్ లోఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరం కులగనన చేసిన సర్వే రెమ్యూనరేషన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరం కాలం దాటిన ఇంకా ఇవ్వలేదు రెమినేషన్ను వెంటనే విడుదల చేయాలని,గురుకుల,కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్,ఉపాధ్యక్షులు మల్లేష్ శకుంతల మోర్తాడ్ మండల బాధ్యులు దండు గంగాధర్ బాలరాజు పద్మ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రథమ బహుమతి విద్యార్థినికి సన్మానం



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్. 19** ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షితను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయి టిసాట్,తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జాయింట్ గా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాష్ట్ర ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు చేతుల మీదుగా బహుమతి స్వీకరించి మన నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన సందర్భంగా పిఆర్టీయు ఇందల్వాయి మండల శాఖ అధ్యక్షులు కె.భార్గవ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్ లు విద్యార్థినిని శాలువాతో సన్మానించారు. ప్రోత్సాహకంగా విద్యార్థినికి 500 రూపాయలు బహుమతిగా ఇచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు హర్షితను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో విద్యార్థులు విద్యారంగంలో ముందుండాలని సూచించారు. విద్యార్థికి మెంటర్ గా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయులు గంగాధర్ కృషిని అభినందించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాధురి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలశ్రీ, ముబాసిర్,ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నవంబర్ 23న మాలల రణభేరి మహాసభను సక్సెస్ చేద్దాం

- చొక్కం దేవదాసు



**మాక్లూర్ నవంబర్ 19 ( ప్రజా జ్యోతి)** మాక్లూర్ మాణిక్ బండర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తాలో మండల మాల మహానాడు అధ్యక్షులు బేగరి రవి ఆధ్వర్యంలో నవంబర్ 23వ తేదీన హైదరాబాదులోని సరూర్నగర్ గ్రౌండ్లో జరిగే మాలల రణభేరి మహాసభ కరపత్రాలను పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చొక్కాం దేవదాసు హాజరై మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు చోక్కం దేవదాసు మాట్లాడుతూ నవంబర్ 23న హైదరాబాదులో జరిగే మాలలరణభేరి మహాసభను విజయవంతం చేసేందుకు మాక్లూర్ మండల పరిసర ప్రాంతాల్లోని మాల సామాజిక వర్గం అంతా పెద్ద ఎత్తున ఈ సమావేశం లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపిరికల్ డాటా లేకుండా కులాలవారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను రాష్ట్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నీరడి శంకర్, జిల్లా నాయకులు భూపతి రవి, వినయ్,చంద్రు, నారాయణ, దొడ్డిమోహన్, డిసి గంగాధర్,రెడ్డి, మాల సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేయాలి

- ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి





**మోర్తాడ్ నవంబర్ 19(ప్రజా జ్యోతి)** ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సకాలంలో బిల్లులు జమ అయ్యేందుకు ట్యాబ్ ఎంట్రీలను వెంటవెంటనే చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఏర్గట్ల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియ అమలు తీరుపై సమీక్ష జరిపారు.కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన సందర్భంగా ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు, ఎన్ని లారీల లోడ్ల ధాన్యం మిల్లులకు తరలించారు, ఇంకా ఎన్ని లోడ్ల ధాన్యం కేంద్రానికి వస్తుంది, వరి కోతలు పూర్తయ్యాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలన్నీ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ రెవెన్యూ అధికారులు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎస్.ఐ.ఆర్ అమలు కోసం 2002, 2025 ఓటరు జాబితాలను మ్యాపింగ్ చేసి రూపొందించిన వివరాలను పరిశీలించి, పలు సూచనలు చేశారు. మ్యాపింగ్ లో తప్పిదాలు లేకుండా మరోమారు పోలింగ్ కేంద్రం వారీగా క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా అర్జీలను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ మల్లయ్య, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముదిరాజ్ మహాసభ వేడుకలు



**కొండపాక, నవంబర్ 19: (ప్రజా జ్యోతి):-** ఈనెల 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల ముదిరాజ్ శాఖ అధ్యక్షులు జిర్రా రాజు అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని వెలుకట్ట %శ% చౌరస్తా వద్ద గోడపత్రికను విడుదల చేశారు. ఈ నెల 21న పల్లె పల్లెల్లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సున్నం భాస్కర్. పాతర్ల కొండలు, మిద్దె శివకుమార్, నీల సత్యం, కోల స్వామి, సుదర్శన్, ఉపేందర్, ఆంజనేయులు, శ్రీనివాస్, నర్సింలు, బండి చంద్రం, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సేవలు మరువలేనివి



**సిద్దిపేట రూరల్, నవంబర్19, (ప్రజా జ్యోతి):-** దేశానికి మొదటి మహిళా ప్రధానిగా ఇందిరమ్మ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజు పేర్కొన్నారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలను గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం వంటి రంగాల్లో ఆమె అమలు చేసిన పథకాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొండం శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



**కొండపాక, నవంబర్ 19:( ప్రజా జ్యోతి)-:** భారతరత్న ఇందిరా గాంధీ 108వ జయంతిని పురస్కరించుకొని కొండపాక మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, సాయిబాబా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఉక్కు మహిళగా నిలిచిందని పేర్కొన్నారు. ఆమె ఆశయాల సాధనలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నదని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కొయ్యడ వెంకటేశం, కనక రాములు, అంజయ్య, బుద్ధి రమేష్, బాబు, తిరుపతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంనగర్ విద్యార్థులకు బహుమతుల ప్రధానం






**చిన్నకోడూరు, నవంబర్19,(ప్రజా జ్యోతి):-** సిద్దిపేట యువజన సర్వీసులు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో ఇబ్రహీంనగర్ ఆదర్శ కళాశాల విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జానపద నృత్య ప్రదర్శనలో జిల్లాలో రెండవ స్థానం సాధించినట్టు ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్స్ అందించారు. విజేతలు త్వరలో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర యువజన ఉత్సవాలకు ఎంపికైనట్టు తెలిపారు. కార్యక్రమంలో డ్యాన్స్ మాస్టర్ రాజేష్, పీజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్, ఉపాధ్యాయులు కొమురయ్య, సృజన, శ్రీ విద్య తదితరులున్నారు

## అందుబాటులో లేని అధికారిపై చర్యలుతీసుకోవాలి

**సిద్దిపేట అర్బన్ , నవంబర్ 19 , (ప్రజాజ్యోతి):** ప్రజలకు సేవలందించాల్సిన అధికారులు అందుబాటులో లేకపోతే తక్షణమే చర్యలుతీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అన్నారు. సిద్దిపేట పట్టణంలోని సహాయ కార్మిక లేబర్ అధికారి కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, ప్రమాద బీమా, ఓవర్‌టైమ్, వేతన వివాదాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల శ్రామికులకు న్యాయం అందడం లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు సక్రమంగా జరగడంలేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండనోళ్ల నరేష్, నాయకులు కనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు



**నంగునూరు, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):-** మండల కేంద్రమైన నంగునూరులో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108వ జయంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానిగా దేశంలోని పేదరిక నిర్మూలన ధ్యేయంగా గరీబ్ హటావో నినాదంతో పంచవర్ష ప్రణాళికతో పేదలకు కూడు నీడ గుడ్డ ను కల్పించి పేదలందరికీ దేవత అయ్యారన్నారు పాకిస్తాన్ బంగ్లాదేశ్ ల మధ్య జరిగిన యుద్ధంలో గెలిచి ఉక్కు మహిళగా పేరుగాంచారుఅన్నారు ఈ కార్యక్రమంలో చెలికాని యాదగిరి అణ రాజు నాగరాజు గౌరబోయిన సంపత్ జంగిటి శ్రీనివాస్ చేర్యాల బాలయ్య కార్రెడ్ల వెంకటరెడ్డి జయపాల్ రెడ్డి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# వీరనగర్ గ్రామానికి బీటీ రోడ్డుకు మోక్షమెప్పుడో

### - అవస్థలు పడుతున్న వీరానగర్ గ్రామస్తులు, ప్రయాణికులు



**రాయపోల్, నవంబర్ 19 (ప్రజా జ్యోతి):-** ప్రభుత్వాలు మారి నా, ఎంతమంది అధికారులు వచ్చినా రాయ పోల్ మండలంలోని వీరానగర్ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు మరమ్మతులకు నోచుకోవడం లేదు. బీటీ రోడ్డుగా మట్టిగా మారి కంకర తేలడంతో ప్రయాణానికి వాహనదారులు, ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. గజ్వేల్ పీడబ్ల్యూ రోడ్డు నుంచి వీరానగర్ వరకు సమైక్య రాష్ట్రంలో బీటీ రోడ్డు మంజూరైనా కార్యరూపం దాల్చలేదు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దివంగత దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని వీరానగర్ గ్రామానికి బీటీ రోడ్డు వేయించారు. ఆ తర్వాత ఈ రోడ్డుపై భారీ టిప్పర్లు, లారీలు నిత్యం తిరగడంతో కొన్నేండ్లలో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఈ రోడ్డు దెబ్బతిని ఏండ్లు గడుస్తున్నా పట్టించునే వారు కరువయ్యారు. వీరానగర్ పరిసర ప్రాంతాల్లో మల్లన్నసాగర్ జలాశయంతో పాటు రైస్ మిల్లులు ఉండడంతో అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో పాటు ఈ రోడ్డు మీదుగానే వీరారెడ్డిపల్లి మీదుగా వడ్డేపల్లికి నిత్యం వందలాది భారీ వాహనాలు తిరగడంతో రోడ్డు కంకర తేలి గుంతల మాయంగా మారడంతో ఆ రోడ్డు కంకర రోడ్డుగా మారింది. ఇప్పటికైనా వీరనాగర్ రోడ్డును బాగు చేయించాలని అధికారులు స్పందించి బీటీ రోడ్డును బాగు చేసి గ్రామ ప్రజలకు న్యాయం చేసే విధంగా అధికారులు స్పందించి వెంటనే రోడ్డును బాగు చేయాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు.

**రోడ్డు మరమ్మతులు చేయాలి**

గజ్వేల్ - చేగుంట రోడ్డు నుంచి వీరానగర్ వరకు కంకర తేలిన రోడ్డును మళ్లీ బీటీగా అభివృద్ధి చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుంది. గతంలో బీటీ రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు ప్రస్తుతం గుంతలు, కంకర తేలి ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని అనేకసార్లు నాయకులకు, అధికారులకు మొరపెట్టుకున్నా పనిచేయడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికా రులు చొరవ తీసుకుని బీటీగా మార్చి ఇబ్బందులు తొలిగించాలి.

## ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో

# ఇందిరా గాంధీ దిట్ట ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఇందిరా గాంధీ దిట్ట అని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి స్వగృహంలో భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా,మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరగాంధీ అనిఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా దేశానికి ఎలలేని సేవలందించారని, భారత నాయకత్వ శక్తిని ప్రపంచానికి చాటిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ అని తెలిపారు. దేశం లో గారిబి హటావో నినాదం తో దేశంలో బడుగుబలహీన వర్గాల ప్రజలకు అందరూ ఆర్థికంగా ఎదగాలని ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. భారతదేశ రక్షణ రంగాన్ని అభివృద్ధి చేసిన మొదటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ,ఎ స్సీ ఎస్ టి ల ప్రజలకు ప్రతి ఒక్కరికీ భూమిని అసైన్డ్ భూములను భూస్వాములను నుండి తీసుకొని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఇందిరా గాంధీ గారిదని అన్నారు. ఇప్పుడు మనం అందరం అనుకుంటాం బ్యాంకు లోన్ లు కానీ రుణమాఫీ వంటివి తెచ్చింది ఇందిరాగాంధీ అన్నారు. బ్యాంకులను జాతీయం చేసి పేద ప్రజలకు రుణాలు ఇప్పించింది ఇందిరా గాంధీ గారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుతో పాటు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**- ఉమ్మడి జిల్లా అభివృద్ధి నా లక్ష్యం**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**- మెదక్‌లో త్వరలో క్యాన్సర్ ఆస్పత్రి - 69లక్షల59 వేలతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ప్రజలకు క్యాన్సర్ వైద్య సేవలు**

**- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**







**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 19:** జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ ) సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఆర్ఓ భుజంగరావు, డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రగతి, పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలు, వీటి పరిష్కారం, బడ్జెట్ వినియోగం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ, నిధుల వినియోగం తదితర అంశాలను సమీక్షించారు. గత సమావేశంలో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలపై వివరమైన చర్చ జరిగింది. జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర పథకాలు వ్యవసాయ, విద్య, ఆర్ అండ్ బి, పీఎంఏవై, జాతీయ గ్రామీణ జీవనోపాధి , రహదారి అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు ఎంపీ అధికారులను సమర్థవంత మైన అమలు, ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా కార్యక్రమాలు తీర్చిదిద్దాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఫీల్డ్ లెవల్ మానిటరింగ్ పెంచాలని, ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని తెలిపారు. సమావేశములో చర్చించిన నూతన అంశాలు, పరిష్కరించాల్సిన సమస్యలు, శాఖల సూచనలు తదితర అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బాధ్యత వహించే అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. సమావేశ వివరాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సందర్భంగా ఎంపీ రఘునందన్ తో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ప్రజల్లో క్యాన్సర్ పట్ల అవగాహన పెంపొందించడానికి భారత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఇందులో భాగంగా మెదక్ లో నూతన క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్మాణం చేపట్టేందుకు . జిల్లా కలెక్టర్ గారి ప్రత్యేక చొరవతో 1000 గజాల స్థలం ఏర్పాటు చేసే విధంగా పటిష్ట కార్యచరణ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కొత్త పథకాలు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా దిశ కమిటీ లో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ ఉన్న నేషనల్ హైవే అంశాలు అటవీ శాఖ అనుమతులు నరసాపూర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న నేషనల్ హైవే 465 డిజి రోడ్డుకు సంబంధించి, గుమ్మడిదల నర్సాపూర్ ఎలివెంటల్ క్యారిడార్ డి. పి. ఆర్ సంబంధించి చర్చించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ సంస్థల యాజమాన్యాన్ని ఒప్పించి మొట్టమొదటిసారిగా దేశంలోనే ఏ జిల్లాలో ప్రారంభం కాని విధంగా మెదక్ జిల్లాలో 100 గజాల స్థలం లో క్యాన్సర్ ఆస్పత్రి నిర్మించి క్యాన్సర్కు చికిత్సలు అందించే విధంగా జిల్లా కలెక్టర్ గారి చొరవతో త్వరితగతిన ఈ కార్యక్రమం ముందుకు పోతుందన్నారు. దేశంలోనే 736 జిల్లాలో ఎక్కడా ప్రారంభం కానీ ప్రిలిమినరీ క్యాన్సర్ టెస్టింగ్ మెదక్లో ప్రారంభం కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. జిల్లాలు ప్రతి వారం మండల కేంద్రంలో క్యాన్సర్ ప్రిలిమినరీ పరీక్షల కొరకు ఒక బస్సు తయారు చేస్తున్నట్లు భారత్ రాజ్ నిక్ సంస్థ ముందుకు వచ్చిందని పీడీఎల్ పటాన్చెరువు వారు ఒక బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి సి ఎస్ ఆర్ నిధులు కింద లెటర్ అందజేయడం జరిగింది అన్నారు. ఈ బస్సు ద్వారా ప్రతి మండల కేంద్రంలో హై స్కూల్ ఆవరణలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. దాదాపు 69 లక్షల 59 వేల రూపాయలతో భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలు బస్సు కొనుగోలు చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రఘునందన్ రావు కూతురు స్వయానా డాక్టర్ కావడంతో బస్సు ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా క్యాన్సర్ కు వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ దిశ మీటింగ్లో చర్చించిన అంశాలను, సమస్యలను అధికారులు పష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తా మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ నవంబర్ 19 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం అబ్బెంద కిందితండాకు చెందిన పరశురాం ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ధైర్యాన్ని చెప్పి అండగా ఉంటానని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు నందు పటేల్, దేవి సింగ్, రాములు నాయక్, రవీందర్ నాయక్, బాల్య నాయక్, నారాయణ, మల్గొండ, వెంకట్, రాంసింగ్, దమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రాల సేకరణ

**సిద్దిపేటరూరల్ , నవంబర్ 19 , (ప్రజాజ్యోతి):** సిద్దిపేటలోని వైశ్య భవన్ సమీపంలో వివేకానంద కాలనీకి చెందిన చీకోటి పుణ్యవతి (82) బుధవారం మరణించగా, వారి కుటుంబ సభ్యుల అనుమతితో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో ఆమె నేత్రాలను సేకరించి గజ్వేల్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ చకిలం రవి, ఎం.కుమార్, క్లబ్ ప్రతినిధులు తమ్మిశెట్టి వీరేశం, కూర శ్రీనివాస్, కన్యకా పరమేశ్వరి ఫ్యామిలీ అసోసియేషన్ ప్రతినిధులు, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీని పరామర్శించిన బిజెపి నాయకులు



**తాండూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి :** చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని తాండూర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు హైదరాబాద్ లోని ఆయన నివాసం వద్ద పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తాండూరు నియోజక వర్గానికి చెందిన బిజెపి నాయకులు బంటారం భద్రేశ్వర్, పలువురు జిల్లా నాయకులు ఎంపీ నివాసానికి వెళ్లి అయన ఆరోగ్య క్షేమాలపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాసేవలో చురుగ్గా పాల్గొనే విధంగా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని దేవున్ని కోరినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## బస్సు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం





- ఇచ్చిన మాట ప్రకారమే పరిహారం
- మృత్యుంజయులకు రెండు లక్షల చొప్పున పరిహారం
- చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బీయంఆర్

**తాండూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి :** ఈనెల మూడున జరిగిన బస్సు ప్రమాదంలో (తీవ్ర గాయాలు) ప్రాణాలతో బయటపడ్డ క్షతగాత్రులకు ప్రభుత్వం రెండు లక్షల పరిహారం ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఇట్టి విషయంపై ఏమాత్రం నిర్లక్ష్యం చేయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి క్షతగాత్రులకు ఇస్తామన్న హామీ మేరకు పదిమంది మృత్యుంజయులుగా (మరణం) నుంచి బయటపడిన వారికి స్వయంగా కలిసిన ఎమ్మెల్యే తన చేతుల మీదుగా రెండు లక్షల పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన 10 మంది క్షతగాత్రులకు ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున రూ. 20 లక్షల విలువ చేసే చెక్కులను తాండూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సమక్షంలో పంపిణీ చేశామని చెప్పారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. ఏవిధమైన ఆపద వచ్చిన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూరు తహసిల్దార్ తారా సింగ్,ధార సింగ్, ఉత్తమ్ చంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అబిబ్ లాల, సర్దార్ ఖాన్, అబ్దుల్ రావుఫ్,అబ్దుల్ రజాక్,ప్రభాకర్ గౌడ్, పురుషోత్తం రెడ్డి,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కొండాయిపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ వెంకట్



**దోమ నవంబర్ 19 (ప్రజా జ్యోతి) :** పండిత జవ హర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠ శాల కొండయిపల్లి నందు స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.వివిధ పాత్రల్లో అనగా కలెక్టర్‌గా డిఈఓగా, ఎంఈఓగా,హెడ్మాస్టర్‌గా విధ్యార్థులు తమ తమ పాత్రల్లో మంచిగా ఒదిగి పోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయు లుగా చాలా చక్కగా టిఎల్ఎం చార్టుల ద్వారా విద్యార్థులకు చిన్ని చిన్ని మాటలతో బోధన చేయడం జరిగింది. అలాగే పిఈటిలుగా ఆటలను తోటి విద్యార్థులకు ఆడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ..విధ్యార్థులు నిజ జీవితంలో వారు ఎంచుకున్న ఈ యొక్క వృత్తి ఏదైతే ఉందో అది చేపట్టాల్సిందిగా ఆదిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని ఆశీర్వదించడం జరిగింది. అలాగే చిన్నప్పటి నుంచి మంచి నడవడికతో పెద్దలను గౌరవించేటట్లు సమాజం పట్ల అంకితభావంతో ఉండాలని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను గుర్తుంచుకోవాలని పెద్దలందరినీ గౌరవిస్తూ తమ విద్యను కొనసాగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్,పాఠశాల హెచ్ఎం పరిపూర్ణ, దిరసంపల్లి హెచ్ఎం కేశవులు, ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీకాంత్,విద్యార్థులు పాల్గొన్నారు.

## భవాని థియేటర్ యాజమాన్యానికి షోకాజ్ నోటీస్ అనుమతి పొందాకే పనులు ప్రారంభించాలి



**పరిగి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** నాలా, బఫర్ జోన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న భవానీ థియేటర్ యాజమాన్యానికి బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేశారు. కొత్తచెరువు నాలా, బఫర్ జోన్‌లో ఎలాంటి అనుమతి లేకుండా కాంపౌండ్ వాల్ కడుతున్నారని పలు దినపత్రికలో వచ్చిన కథనానికి సోమవారం ఇరిగేషన్, మున్సిపల్, రెవిన్యూ అధికారులు స్పందించి కాంపౌండ్ వాల్ వినిపివేయాలంటూ ఆదేశించిన విషయం తెలిసింది. మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తన సిబ్బందితో బుధవారం ఉదయం షోకాజ్ అందజేశారు. ఇరిగేషన్ అధికారులు ఎన్ఓసి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి పత్రం పొందిన తర్వాత కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆదేశించారు.

## మహిళల ఉన్నతి..తెలంగాణ ప్రగతి



- ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర
- ఇందిరమ్మ జయంతి సందర్భంగా చీరల పంపిణీ
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్19 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం పై సచివాలయం నుండి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి–తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టలన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం, అన్నారు. ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈరోజు నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు, మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ... ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరిగేలా చూడాలన్నారు.





చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మున్సిపల్ కమీషనర్‌లు, సంబంధిత అధికారులు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధారూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

– ధారూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి

**ధారూర్ నవంబర్ 19( ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి నాన్నక్ రామ్ గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ హైదరాబాద్ మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ మరియు డిఆర్డిఏ,ఎస్ఇఆర్పి, వికారాబాద్ డిఎంహెచ్ ఓ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో మండల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ శాంతి కోరారు. గురువారం నాడు మండల మహిళా సమాఖ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం కు వచ్చేవాళ్లు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ మరియు ప్రస్తుతం వాడుకుంటున్న మందులు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని ఆమె కోరారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

– బాల్య వివాహాలపై కళాజాత ప్రదర్శన – బాల్య వివాహాలను నిర్మూలిద్దాం
– ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి



**ధారూర్/బంట్వారం, (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని తోర్మామిడి గ్రామంలో బుధవారం బాల్య వివాహాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. చిన్నతనంలో బాలికలకు బాల్య వివాహాలు చెయ్యడం వల్ల జరిగే అనర్థాలను కళాకారులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు, బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలికల జీవితాన్ని ఆనందమయంగా మారుద్దాం అంటూ పాటల ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి మాట్లాడుతూ.....చిన్నతనంలో బాలికలకు పెళ్లిళ్లు చేస్తే చట్టపరమైన శిక్షల గురించి గ్రామస్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాకారులు చిరంజీవి, రవితేజ, శారద, మాధురి దేవి,రవి ప్రసాద్, వరప్రసాద్,అంగన్వాడీ టీచర్లు మాధవి, రాజలక్ష్మి,లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

– ఇందిరాగాంధీ సేవలను స్మరించిన దండుగుల యాదగిరి





**బోయిన్ పల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని హస్మత్‌పేట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకుని ఈ సందర్భంగా బుధవారం కేకు కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ టీపీసీసీ సెక్రటరీ దండుగుల యాదగిరి, 119 డివిజన్ అధ్యక్షుడు కావేటి మల్లికార్జున యాదవ్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందిరాగాంధీ సేవలను స్మరించారు. పేదల అభ్యున్నతికై ఆమె అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షహేన్షా సందీప్, కనకరాజు యాదవ్, గోపాల్ ముదిరాజ్, అలీ, అరవింద్ గౌడ్, వెంకటేష్, బలరాం, మక్కాల రాజు, ముస్తాఫ్ అలీ, అత్తర్, గౌస్, అక్రమ్, బాబా, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్రార్ నగర్‌లో డ్రైనేజ్ లైన్ శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్







**బోయిన్ పల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హస్మత్‌పేట్ ముస్లిం బస్తీ అబ్రార్ నగర్‌లో బుధవారం డ్రైనేజీ (యుజిడి) లైన్ పనులకు శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పూజ కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నాం. అబ్రార్ నగర్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్యలు తొలగించేందుకు ఈ పనులు ఉపయుక్తం అవుతాయి అని అన్నారు.కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏ ఈ ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఎజాజ్ భాయ్, బాబా భాయ్, అజీమ్ మాము, నజీర్, సలీం భాయ్, చాంద్ భాయ్, ఆసిఫ్, అంజద్, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలో ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలు నిర్వహణ

ఇందిరా గాంధీ విగ్రహానికి జంపన ప్రతాప్ పుష్పాంజలి



**బోయినపల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 108వ జయంతిని పురస్కరించుకుని బోయినపల్లి కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆమె సేవలను స్మరించారు. కార్యక్రమంలో సాయిబాబా యాదవ్, పార్టీ ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి కరణ్ సింగ్, బచ్చన్ రాజు, టెంట్ హౌస్ రాజు, వరప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీకమాసం ప్రత్యేక పూజలు

దీపాలు వెలిగించిన జంపన ప్రతాప్





**బోయిన్ పల్లి, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్ కాలనికి చెందిన శ్రీ దేవి పోచమ్మ–శివాలయంలో కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు శ్రద్ధగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ బుధవారం దీపాలు వెలిగించి శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధి అశోక్ కుమార్, స్థానికులు రామరావు, వరప్రసాద్, పవన్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## అధిక యాంటీబయాటిక్ మాత్రల వినియోగం తగ్గించాలి - డాక్టర్ జ్యోతిలక్ష్మి





**మేడ్చల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ప్రతి సంవత్సరం నవంబర్ 18 నుండి 24 వరకూ నిర్వహించే వరల్డ్ యాంటీమైక్రోబయల్ అవగాహన వారోత్సవం (ప్రపంచ సూక్ష్మజీవుల నిరోధక అవగాహన వారం) సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా నానాటికీ పెరుగుతున్న సూక్ష్మజీవుల నిరోధకత (యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్)పై మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. గత వారం రోజులుగా ఆస్పత్రికి వచ్చే రోగులకు పోస్టర్లు, కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా ఇష్టానుసారంగా యాంటీ బయోటిక్స్ మందులను వాడడం వలన కలిగే ప్రమాదంపై అవగాహన కలిపించడం కాకుండా వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం బుధవారం ఆస్పత్రి ఆవరణలోని ఆడిటోరియంలో హాస్పిటల్ వైద్యులు, మెడికల్ కాలేజీ విద్యార్థి, విద్యార్థిణులకు ప్రొఫెషనల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమ ముఖ్య అతిథిగా డా. జ్యోతి లక్ష్మి మొదలియార్, ప్రొఫెసర్ విభాగాధిపతి, డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ, ప్రభుత్వ వైద్య కళాశాల, జనగాం వారు పాల్గొన్నారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు, మిమ్స్ వైద్య కళాశాలకు చెందిన పీజీ విద్యార్థులు, మెడిసన్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. జ్యోతి లక్ష్మి మొదలియార్, ప్రొఫెసర్ విభాగాధిపతి, డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ, ప్రభుత్వ వైద్య కళాశాల, జనగాం వారు మాట్లాడుతూ ఇష్టానుసారం యాంటీబయోటిక్స్ వాడకం వలన కలుగుతున్న దుష్ఫలితాలను తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. 2022 వ సంవత్సరంలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా యాంటీ మైక్రోబయల్ రెసిస్టన్స్ కారణంగా 4.95 మిలియన్ మరణాలు సంభవించాయని వెల్లడించారు. 2050 నాటికి ఈ మరణాల సంఖ్య 10 మిలియన్లకు చేరవచ్చునేది నిపుణుల అంచనా ఆమె పేర్కొన్నారు. ఇందులో ప్రత్యేకంగా ఒక్క భారత దేశంలోనే 58వేల నియోనాటల్ అనగా అపుడే పుట్టిన చిన్నారులలో ఏర్పడే ఇన్ఫెక్షన్ కారణంగా 58వేల వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ గణాంకాలు యాంటీబయోటిక్స్ వాడకంలో జరుగుతున్న దుర్వినియోగాన్ని తెలియజెపుతున్నాయని ఇప్పటికై ఇష్టానుసారం ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు అవసరమున్నా లేకుండా యాంటీ బయాటిక్స్ వాడడాన్ని నిరోధించాలని ఈ దిశగా వైద్యులు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కార్యక్రమంలో మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మైక్రో బయాలజీ వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ పికిల్ బాల్ లీగ్ బరిలో హైదరాబాద్ రాయల్స్



**హైదరాబాద్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ప్రతిష్టాత్మక ఇండియన్ పికిల్ బాల్ లీగ్(ఐపీబీఎల్) తొలి సీజన్‌లో పోటీపడే ఐదు నగరాల ఫ్రాంచైజీల్లో హైదరాబాద్ చోటు దక్కించుకుంది. న్యూఢిల్లీ ఇందిరా గాంధీ స్టేడియంలోని కేడీ జాదవ్ ఇండోర్ హాల్ వేదికగా డిసెంబర్ 1 నుంచి 7 వరకు ఈ లీగ్ పోటీలు జరుగుతాయి. దేశంలోనే ఏకైక అధికారిక పికిల్ బాల్ లీగ్ అయిన ఐపీబీఎల్ ను టైమ్స్ గ్రూప్, ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్(ఐపీఏ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీనికి కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ గుర్తింపు ఉంది. భాగ్యనగర జట్టు 'హైదరాబాద్ రాయల్స్' పేరుతో ఈ లీగ్‌లో అడుగు పెడుతోంది. హైదరాబాద్ ఫ్రాంచైజీని సొంతం చేసుకున్న ?ఒపెరామ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అనుభవ్ త్యాగి మాట్లాడుతూ మరో పెద్ద క్రీడను స్వాగతించేందుకు హైదరాబాద్ సిద్ధంగా ఉందన్నారు. ఫ్రాంచైజీలను ఆహ్వానిస్తూ టైమ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ జైన్ మాట్లాడుతూ భారత క్రీడా రంగంలో పికిల్ బాల్‌ను ఒక ఆధునిక క్రీడగా నిలబెట్టడంలో ఈ జట్లు కొత్త పోటీతత్వాన్ని తీసుకొస్తాయన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**మేడ్చల్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి):** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మేడ్చల్ లైబ్రరీలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయిల జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు లైబ్రరీలో మెహేంది, రంగోలి వంటి పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి పలు బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా కార్యదర్శి పేరం సురేష్ బాబు, లైబ్రరీయన్ నాగవేణి, రాఘవేంద్ర, ప్రవళిక, పాఠకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కేశంపేట నవంబర్ 19 (ప్రజాజ్యోతి) :** కేశంపేట శ్రీ ధవళగిరి వెంకటేశ్వర స్వామి గుట్టపై బుధవారం మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం దంపతులు మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు గిరిజా దంపతులు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పి.అశోక చక్రవర్తి ఎం.లక్ష్మయ్య పి.ఆంజనేయులు రాజశేఖర్ రమేష్ వి.ఆంజనేయులుతో పాటు పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు హాజరైన మట్టా

సత్తుపల్లి నవంబర్19(ప్రజా జ్యోతి) స్వర్గీయ భారత ప్రధాని, ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆమె విగ్రహానికి



పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ఉక్కు మహిళగా తొలి భారత ప్రధానిగా ఎనలేని సేవలు చేశారని, ఆమె ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టినాటినుండే బడుగు, బలహీన, వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని, బ్యాంకు లు జాతీయకరణ చేశారని, ఆనాడే నిరుపేదలకు ఇండ్లు ఏర్పాటుచేసి ఘనత కూడా ఆమె దక్కిందని అన్నారు. మైనార్టీలకు,బడుగు, బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి దేశానికి ఎనలేని సేవ చేసి,దేశం కోసం ప్రాణాలను అర్పించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,మధు,రామారావు, దూదిపాల రాంబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## కిలారును పరామర్శించిన మంత్రి తుమ్మల

సత్తుపల్లి నవంబర్19(ప్రజా జ్యోతి) పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు కాలికి గాయం అవటంతో, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని,పలు సూచనలు



అందజేశారు. ఆయన వెంట మిస్ట్ విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, ఉడత లేని అప్పారావు, వినుకొండ కృష్ణ, పువ్వాళ్ళ ఉమా, కొప్పుల రమేష్, కిలారు కేశవరావు, తుమ్మల అభిమానులు ఉన్నారు.

## భగవద్గీత పఠనంలో అసమాన ప్రతిభ

**బంగారు పతకం సాధించిన వేణునూతుల మౌనిక**

సత్తుపల్లి నవంబర్19(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన వేణునూతుల మౌనిక భగవద్గీత పఠనం లో తన అసమాన ప్రతిభను ప్రదర్శించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. వివరాలలోకి వెళితే బేతుపల్లి గ్రామానికి చెందిన అంకమ్మ తల్లి ఆలయ అర్చక స్వామి ధర్మపత్ని అయిన వేణునూతుల మౌనిక భగవద్గీత లోని 18 అధ్యాయాల లోని 700శ్లోకాలను,కంఠస్థం చేసింది. ఇటీవల ఆన్లైన్ లో నిర్వహించిన పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఇ బంగారు పతకాన్ని మౌనిక



మైసూరు దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా స్వీకరించనున్నట్లు ఆమె తెలియచేసారు. ఈ విజయాన్ని తన గురువు అయిన మాడుగుల రమ్యకు అంకితం చేస్తున్నట్లు తెలియచేసారు. ఈ సందర్భంగా బేతుపల్లి గ్రామస్తులు మౌనికకు అభినందనలు తెలిపారు.

## కొండం వెంకమ్మకు నివాళులర్పించిన రావుల గోపిగౌడ్..

**హాజరైన ఎమ్మెల్యే కూనంనేని, నాయకులు, ఉద్యోగులు..**

తల్లాడ, నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొండం వెంకమ్మకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం జిల్లా నాయకులు రావుల గోపి గౌడ్ నివాళులు అర్పించారు. బుధవారం వెంకమ్మ దశదినకర్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని జగన్నాథపురంలో పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపి గౌడ్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం డీసీసీబీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు హాజరై ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు కొండా పుల్లయ్య గౌడ్, అర్జున్ రావు గౌడ్, వెంకన్న గౌడ్, అయోధ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ విజేతగా యస్.బి.ఐ.టి. విద్యార్థి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఎం.బి.ఏ., మొదటి సంవత్సర విద్యార్థి రెడ్డి సాయిశివ ప్రథమ స్థానంలో నిలిచాడని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా సాయిశివ మొదటి స్థానంలో నిలవడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర స్థాయి, డిసెంబరు నెల మొదటి వారంలో జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభను కనబరచాలని ఆశించారు. ఈ సందర్భంగా విజేత సాయిశివను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు.విద్యతో పాటు తమ కళాశాల విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణను అందిస్తూ ప్రోత్సహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్



డా జి. ధాత్రి తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల మక్కువ ఉన్న విద్యార్థులను గుర్తించి,నైపుణ్యాలకు అనుగుణంగ కావలసిన వనరులను యాజమాన్యం తరుపున అందించి ప్రోత్సహిస్తునట్లు తెలిపారు.విద్యార్థులకు నిరంతరం కేవలం విద్య పట్లనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాయిష్టాలను గ్రహించి వారిలో దాగి ఉన్న కళలను ప్రోత్సహించాలని తద్వారా భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడాకారులను అందించగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికి 20 ఏండ్ల జైలు శిక్ష ఒక్కొక్కరికి లక్ష జరిమానా

**మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు తీర్పు**

**ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినంధిచిన పోలీస్ కమిషనర్**


ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి గంజాయి తరలిస్తూ పట్టుబడిన ఇద్దరికి 20 ఏండ్ల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి లక్ష చొప్పున జరిమాన విధిస్తూ.. మొదటి అదనపు జిల్లా,సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి కె. ఉమాదేవి తీర్పు వెల్లడించారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం జల్సాలకు అలవాటు పడి,అక్రమార్జన కోసం సీలేరు నుండి తీసుకొచ్చిన గంజాయి కొణిజర్ల మండలం, గద్దలగూడెం గ్రామ శివారులోని పొలాలలో నిలువచేసి 2020 డిసెంబర్ 4 న సుమారు 50 కేజీల గంజాయిని ఇతర ప్రాంతాలకు ఆటోలో తరలిస్తున్న క్రమంలో కొణిజర్ల పోలీసులకు ఇద్దరు నిందుతులు తమ్మిశెట్టి ఆనంద్ 29సం,తల్లాడ గ్రామం గద్దలగూడెం, కొణిజర్ల మండలం.



గుగులోతు బావసింగ్ ఏ శంకర్ కొమ్ముగూడెం గ్రామం జూలూరుపాడ్ మండలం పట్టుపడ్డారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ యాక్ట్, 1985 చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు సమగ్ర దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై మోపిన అభియోగం రుజువు కావటంతో పైవిధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన విచారణ అధికారులు అప్పటి ఇన్స్పెక్టర్ వసంత కుమార్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ,జె. శరత్ కుమార్ రెడ్డి, ఎస్సై మొగిలి, కోర్టు కానిస్టేబుల్ రామారావు, కోర్టు లైజనింగ్ కె.శ్రీకాంత్ ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున రావు, శ్రీనివాస్,నాగేశ్వరరావు, హోంగార్డ్ ఆఫీసర్ ఎండీ.ఆయూబ్ ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.

## పాల్వంచ మండలంలో రోడ్లు-డ్రైనేజీల మరమ్మతులకు బిఆర్ఎస్ డిమాండ్

పాల్వంచ(టౌన్),నవంబర్ 19(ప్రజా జ్యోతి): పాల్వంచ మండలంలో రోజు రోజుకూ దిగజారుతున్న రోడ్లు,డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.రెండు సంవత్సరాలుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా,పాల్వంచ మండలంలో రోడ్లపై తట్టెడు మట్టి కూడా పోవలేదని,కొత్త రోడ్ల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని వారు ఆక్షేపించారు.గ్రామ పంచాయతీలకు రెండేళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో పాలన కొరవడి అభివృద్ధి పూర్తిగా కుంటుపోయిందని,ఫలితంగా మండలంలోని 36 గ్రామాల్లో రోడ్లు గుంటలమయమై రవాణా వ్యవస్థ దాదాపు దెబ్బతిందని నేతలు పేర్కొన్నారు.రోడ్ల రెండు వైపుల పిచ్చిచెట్లు పెరిగి రహదారులు అస్తవ్యస్తంగా మారగా,డ్రైనేజీల్లో చెత్త,మురుగు పేరుకుపోయి దుర్వాసన ప్రయాసలుగా మారిందని వారు తెలిపారు. భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు,మంతపురి రాజు గౌడ్, కాంపెల్లి కనకేష్ పటేల్,కాలేరు సింధు తపస్వి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పాల్వంచ ఎంపీడీవోను కలిసి వినతి పత్రం సమర్పించారు.వెంటనే రోడ్లు, డ్రైనేజీలను మరమ్మతు చేసి కొత్త నిర్మాణాలు



చేపట్టాలని, గ్రామపంచాయతీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని కోరారు. అభివృద్ధి పనులు నిర్లక్ష్యం చేయబడితే బిఆర్ఎస్ పార్టీ భారీ ఆందోళనలకు దిగుతుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగ్గోజ్ రంజిత్, మారుమూళ్ల కిరణ్,పూజల ప్రసాద్, కొట్టె రాఘవేంద్ర (రవి),తోట లోహిత్ సాయి,కాలేరు అఖిల్ మహర్షి,తోట ప్రవీణ్,పోసారపు అరుణ్ కుమార్, మహమ్మద్ ఆదిల్,కమ్మరి కుంట్ల వినోద్, గిద్దలూరి శివ సాయి,కూరెల్లి మురళీమోహన్,దాసరి సురేష్, నడిగట్ల రంజిత్,ఎస్.కె.రియాజ్, వరపర్ల జీవన్,అనిల్,ఫరీద్,షారుక్, మున్నా,హసీబ్,షరీఫ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

- అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ
- మద్యం మత్తులో పట్టుబడితే కేసులు నమోదు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు రాత్రివేళలోపెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్,వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల



ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ %డ% డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదాల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని,ఈ క్రమంలోనే ఇలాంటి వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రోడ్లు చెట్లకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలలోహా స్వటర్స్ పంపిణీహూ

కొత్తగూడెం, నవంబర్ 19(ప్రజాజ్యోతి): నేల మీద ఉన్న వారిని ఆదుకోండి, సృష్టి కర్త అయిన దైవం మిమ్మల్ని ఆదుకుంటాడు, అనే ఉద్దేశంతో జమాతే ఇస్లామి హింద్, రుద్రంపూర్, రామవరం శాఖ ప్రతి సంవత్సరం చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు



పంపిణీ నిర్వహిస్తారు. దానిలో భాగంగాహూ సంవత్సరం కూడా చమన్ బస్తీలోని జ్యోతి వృద్ధాశ్రమం, బుడిద గడ్డలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకుహూమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో బుధవారం అధ్యక్షులు మాజిద్ రబ్బానీ స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహూమానవ 'సేవ యే మాధవ సేవ'హూని సమాజంలో ఉన్న పేదవారి అవసరాలు తీర్చే వారిని దైవం కరుణిస్తాడని అని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులే అని, సహాయం చేసేటప్పుడు కుల,మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోహూక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మన్నాన్, షమీం, పర్వీన్ సుల్తానా, అయేషా, ఇఖ్రా,హృద్ధాశ్రమం నిర్వాహకులుహూల్గొన్నారు.

## కోటి మహిళలకు కోటి చీరలు

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పండగ వాతావరణం
- పారదర్శకతతో ఇందిరమ్మ చీరల పంపిణీ
- కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశాలు


కొత్తగూడెం కలెక్టరేట్, ఆంధ్ర 19, ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనను బలపరచడంలో భాగంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో రాష్ట్రవ్యాప్త వీడియో కాన్ఫరెన్స్ బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేణు నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించన్నారు, ఈ కార్యక్రమం తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల కేంద్రాల్లో ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో చీరల పంపిణీని పండగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. మహిళల ఆర్థిక పురోగతికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, యూనిఫామ్ కుట్టే బాధ్యతలు, ఇందిరా మహిళా శక్తి బజార్, అమెజాన్‌తో ఒప్పందాలు జరుగుతున్నాయని, మహిళలు తయారు చేసే



వస్తువులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సెర్ప్ అదనపు డి ఆర్ డి ఓ నీలేష్,డి పి ఓ అనూష, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతతో, సమగ్రమైన ప్రణాళికతో అమలు చేయాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అర్హత గల మహిళకు చీర అందేలా గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పంపిణీ ప్రక్రియను నిష్పాక్షికంగా అమలు చేయాలని, ఎలాంటి తప్పిదాలు, జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల్లో భౌతిక ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, రశీదుల యాజమాన్యం పూర్తిగా పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రత్యేక కౌంటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలతో



సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు.

ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుండి డిసెంబర్ 9 వరకు, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అనంతరం 'జల్ సంచయ్ %-% జన్ భాగీదారీ' కార్యక్రమంలో జిల్లా సాధించిన జాతీయ అవార్డు సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలను మహిళ సంఘ సభ్యులు సత్కరించారు.

## స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షన్ ని ప్రభుత్వం ఫ్రీ గా ఇవ్వాలి

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**

కరీంనగర్ టౌన్, నవంబర్ 19( ప్రజాజ్యోతి) వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు మరణాలు దేశవ్యాప్తంగా రోజురోజుకు విపరీతంగా పెరుగుతున్నాయని, ఈనేపథ్యంలో యూ పి ప్రభుత్వం తాజాగా అన్ని జిల్లాల ఆసుపత్రులు, పి హెచ్ సి ల్లో గుండెపోటు చికిత్సలో కీలకమైన




ఇంజెక్షన్ ని ఫ్రీగా అందిస్తోందని, స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షన్ ని తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ గా ఇవ్వాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డిబుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40వేల విలువైన స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షను తొలి గంటలోపే ఇస్తే గుండెనాళాల్లో ఏర్పడిన రక్తం గడ్డలను కరిగించి రోగి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ లోనూ దీనిని అందిస్తుండగా తెలంగాణ రాష్ట్రంలో కూడా స్ట్రెప్టోకినేస్ ఇంజెక్షన్ ని రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీగా సరఫరా చేసి గుండెపోటుతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రాణదానం అందించి వారి కుటుంబాలకు భరోసాగా నిలవాలని సూచించారు.

## ఇందిరా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల టౌన్, నవంబర్ 19,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో ఇందిరా భవన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు, తదనంతరం పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్ళి ఇందిరమ్మ విగ్రహానికి పూల మాలు వేసి ఇందిరా గాంధీ



ఆశయ సాధన కోసం జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆహార కొరతను తీర్చేందుకు హరిత విప్లవం తీసుకొచ్చిన ఘనత ఇందిరా గాంధీ కి దక్కిందన్నారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే, స్వతంత్ర్యం అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీ చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం కృషి చేశారు.ప్రతి గ్రామ గ్రామాన భూసేకరణ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మించి ఆత్మ గౌరవం కాపాడారు. దున్నే వాడిదే భూమి అనే నినాదం తో భూములు పంపిణీ చేశారు.నిరుపేదల ముంగిటకు బ్యాంకు సేవలను తీసుకువచ్చేందుకు బ్యాంకులను జాతీయం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఇందిరా గాంధీ పథకాలు ఆదర్శం.గత ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయింది.కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ, నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యం ఉచిత గృహ విద్యుత్ అందించి అండగా నిలిచింది.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు సభ్యులు

జగిత్యాల టౌన్, నవంబర్ 19,ప్రజాజ్యోతి జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసిన జగిత్యాల అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు సభ్యులు అయ్యప్ప దేవాలయంలో జరిగే



మండల పూజ మకర జ్యోతి పూజలకు జగిత్యాల మున్సిపల్ తరపున లైటింగ్, సౌండ్ టెంట్ మరియు శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయాగ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు అడువల లక్ష్మణ్, మానాల కిషన్, బండారు లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 19,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణ విరూపాక్షి గార్డెన్స్ లో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.డిసెంబర్ 6,7 తేదీల్లో



హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి లీగ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో మంచాల కృష్ణ చారి సిరిసిల్ల శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డా.రఘు వెంకట రమణ కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీని సమాఖ్య సభ్యులు పర్యవేక్షించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, నవంబర్ 19 (ప్రజాజ్యోతి) ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులందరికీ చీరలు అందేలా మహిళా సంఘాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ముఖ్యమంత్రి ఓపెన్ స్కూల్, వయోజనుల విద్య నమోదులో జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేసిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఎక్కువ సంఖ్యలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్లో నమోదు చేసుకున్నారని తెలిపారు. వీరంతా తరగతులకు కూడా ప్రారంభించిన మహిళా సంఘాలు కృషి పట్టుదలతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లాభాలు గడించాలని తెలిపారు. బ్యాంకు లింకేజీ రుణాల మంజూరు, రికవరీలో జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలవడం గొప్ప విషయమని, అదేవిధంగా






వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న చీరలు ప్రతి ఒక్కరికి చేరేలా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి మూడవ శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి తల్లిదండ్రులు కచ్చితంగా హాజరయ్యేలా సమాఖ్య సభ్యులు చూడాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన వివిధ యూనిట్లతో వ్యాపారాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న సంఘాలు మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి

**అర్హులైన మహిళలకు అందజేయాలి**
**ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి**
**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్, ప్రతినిధి నవంబర్ - 19 (ప్రజా జ్యోతి) రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా "మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి" ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. కేటాయిస్తున్నామని చెప్పారు. 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

చీరల పంపిణీకి ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిరా మహిళా చీరల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాలకు చీరలు తరలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివరాలు సేకరించి, అర్హులైన మహిళలకు చీరలు ఇవ్వాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీపీఓ శర్ఫుద్దీన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో కేటీఆర్ కు ఆటో డ్రైవర్ల పాలాభిషేకం

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ని ఆటో స్టాండ్ వద్ద బుధవారం ఉదయం వినూతన దృశ్యం చోటు చేసుకుంది .సామాజిక సేవలో ఎల్లప్పుడు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా స్థానిక ఆటో డ్రైవర్ లో ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల కోసం వ్యక్తిగత ఖర్చులతో బీమా సౌకర్యం. ... రోజువారి జీవనోపాధి కోసం కష్టపడే ఆర్థికంగా వెనుకబడిన ఆటో డ్రైవర్లకు ప్రమాద సంకేతాలు సమయములో రక్షణ ఉండాలని భావంతో కేటీఆర్ స్వయంగా ముందుకు వచ్చారు తన సొంత నిధులతో వ్యక్తిగత ప్రమాద బీమాను చెల్లించి అనేకమంది ఆటో కార్మికులకు భద్రత కవచాన్ని అందించారు. ప్రమాద సమయంలో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే ఈ బీమా పథకం వల్ల చాలామంది ఆటో డ్రైవర్లు నిశ్చింతగా జీవనోపాధి కొనసాగించే పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో కృతజ్ఞత కార్యక్రమం....

బుధవారం రోజు ఎల్లారెడ్డిపేట ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా కలిసి కేటీఆర్ ఫోటో అలంకరించి పాలు పోసి క్షీరాభిషేకం నిర్వహించారు. అలా గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం




చేపట్టారు. ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఆటో కార్మికులు మాట్లాడుతూ సాధారణ ఆటో డ్రైవర్ సమస్యలు ఎవరు పట్టించుకోని ఈ రోజుల్లో మా కోసం కేటీఆర్ సొంతగా ఇన్సూరెన్స్ చేయడం విశేషం ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉన్న మా కుటుంబాలకు ఇది గొప్ప రక్షణ ఈ సేవ జీవితం పొడవున గుర్తింపు పోతుందని వారు తెలిపారు.

## ముస్తాబాద్ లో కేటీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

ముస్తాబాద్, నవంబర్19 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఐదు లక్షల రూపాయలు పార్టీపరంగా వ్యక్తిగతంగా కడతానని భరోసా ఆటో డ్రైవర్లకు కల్పించారు, ఈ సందర్భంగా ముస్తాబాద్ పట్టణంలోని మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ బొంపెల్లి సురేందర్ రావు, ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ కలిసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు, అనంతరం జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు అని తెలిపారు,ఆటో అన్నలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిన రూ. 24 వేల బాకీ వెంటనే చెల్లించాలని ధ్వజమెత్తారు.

సిరిసిల్ల జిల్లాలో ఉండే ఆటో డ్రైవర్లు దాదాపు 5,000 మంది ఉ



న్నారు. వీరికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టడం లేదు కాబట్టి, పార్టీ తరపున వ్యక్తిగతంగా నేను కట్టిస్తాను అని కేటీఆర్ ప్రకటించారు. అని తెలిపారు,

## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

- **అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు**
- **సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి**
- **అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ -19: వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని





అన్నారు. ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని నవ్వుతూ ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


ముస్తాబాద్, నవంబర్ 19( ప్రజా జ్యోతి ): గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన



చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు చాకలి బాబు బుధవారం రోజున పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన జంపల్లి తిరుపతికి రూ.25,000 విలువైన చెక్కును, బొమ్మల లక్ష్మణరావుకు రూ.11,000 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పుల్లూరి మధు, మాజీ సర్పంచ్ ఎదునూరి కిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి రమేష్, భాను, హరీష్, బాల నర్సయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో ఈశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

ముస్తాబాద్,నవంబర్ 19( ప్రజా జ్యోతి): గూడెం గ్రామంలోని ఈశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ఉదయం 7 గంటలకు శంకుస్థాపన విధి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెన్నెల రుద్రమణి పూజా



కార్యక్రమాలు నిర్వహించగా, సంఘ అధ్యక్షులు చిట్నేని అంజన్‌రావు, కుంట రవి, బొప్ప దేవయ్య, శ్రీనివాసరావు, బొప్ప విష్ణు, వెంకటరమణ, శ్రీధర్, గిరి, రాజాం, నరసయ్య, అంజయ్య, వెంకన్న, ఎల్లం రమేష్, ఎల్లం శంకర్, మల్లేశం, బాలయ్య, నారాయణ, రాజు, మహేష్, బుదయ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరస్వామి పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులందరికీ నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హిడ్మాను పట్టుకుని కాల్చారు

మొదటిపేజీ తరువాయి..

జంపన్న ఆరోపించారు. ఈ అంశంపై జంపన్న మాట్లాడుతూ.. ఎన్‌కౌంటర్ తీరు పూర్తిగా పట్టుకుని కాల్చినట్లుగానే ఉందన్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు అడవుల్లో ఉండి ప్రాణాలు కోల్పోకండని జంపన్న మావోలకు హితవు పలికారు. 'పోలీసులు ముందు లొంగిపోవడం అవమానకరం ఏమి కాదు.. ప్రజల్లో ఉండి ప్రజలకోసం పోరాటం చేయొచ్చని,ప్రాణాలతో ఉండడం చాలా ముఖ్యం అన్నారు. మావోయిస్టు పార్టీలో కేంద్ర కమిటీలో తాను 17 ఏళ్ళ పాటు పని చేశానని, మావోయిస్టు పార్టీ ఇప్పుడు పూర్తిగా క్షీణించిందని ఆయన అన్నారు. భద్రత దళాలకు ఇన్‌ఫార్మార్ వ్యవస్థ గతం కంటే భారీగా పెరిగిందని, మరో వైపు మావోయిస్టులకంటే పోలీసులకు టెక్నాలజీ, అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయని జంపన్న చెప్పారు. 'హిడ్మాను పోలీసులు పట్టుకొని చంపేశారు.. ఇది బూటకపు ఎన్‌కౌంటర్. ఎదురు కాల్పులు జరిగినట్లు ఎక్కడా ఆనవాళ్లు లేవు. ఏపీలో ఎవరినైనా చంపాలనుకుంటే అంతమంది మావోయిస్టులు యాక్షన్ చేయరు. ఏదైనా టార్గెట్‌లో యాక్షన్ చేయాలి అంటే ఐదు మందికి మించి ఉండరు. పదుల సంఖ్యలో యాక్షన్ అనేది పార్టీ అనుమతించదు. ఈ ఎపిసోడ్‌లో మధ్యవర్తిత్వం చేసిన వారు మోసం చేసినట్లు కనిపిస్తుందని జంపన్న వ్యాఖ్యానించారు. పార్టీలో హిడ్మాకు మంచి గుర్తింపు ఉంది. యాక్షన్ చేయడంలో హిడ్మా దిట్ట. నేను కేంద్ర కమిటీలో ఉన్న సమయంలో పలు సందర్భాల్లో హిడ్మాతో నాకు పరిచయం ఉంది. హిడ్మా యాక్షన్లో ఉన్నాడు అంటే.. సక్సెస్ చేసుకొనే వస్తాడు అనే నమ్మకం పార్టీలో ఉంది. యాక్షన్ చేయాలి అంటే ఒక వ్యక్తి నిర్ణయం ఉండదు. పార్టీ నాయకత్వం నిర్ణయం ప్రకారమే యాక్షన్ చేయాల్సి ఉంటుంది. హిడ్మా తరువాత మావోయిస్టు పార్టీ కనుమరుగైందనేది నేను నమ్మను. ఇక కేంద్ర కమిటీలో దేవ్ జీ , గణపతి, పల్లా రాజిరెడ్డి, గణెళిష్, సాగర్, జనార్దన్ తోపాటు ఇంకా కేంద్ర కమిటీలో ఉన్నారు. ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, బీహార్, మధ్య ప్రదేశ్‌లో ఇంకా మావోయిస్టులు సాయుధ పోరాటం చేస్తున్నారు.' అని జంపన్న ఆంధ్రజ్యోతితో తన అభిప్రాయాల్ని పంచుకున్నారు. మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

## మారేడిమిల్లిలో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

టీం ఛీఫ్, సౌత్ జోనల్ కమిటీ మెంబర్ సురేష్ అలియాస్ రమేష్, ఏరియా కమిటీ సభ్యులు జాగరగొండ ఏరియా మిలిషియా కమాండర్ లోకేష్ అలియాస్ గణెళిష్ కూడా హతమయ్యారు. వీరితో పాటు జాగరగొండ డిప్యూటీ కమాండర్, ఏరియా కమిటీ సభ్యుడు శ్రీను అలియాస్ వాసు.. జాగరగొండ డివిజినల్ కమిటీ, ఏరియా కమిటీ సభ్యురాలు అనిత, ఇదే కమిటీలో సభ్యురాలు షమ్మి ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మొత్తం ఏడుగురు మావోయిస్టులు మరణించినట్టు అధికారులు ధృవీకరించారు. వీరి తలలపై లక్షల రివార్డు ఉందని స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చెబుతోంది. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలోని ఐదు జిల్లాల్లో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. మారేడుమిల్లిలో ఎన్‌కౌంటర్, ఏపీలో ఐదు జిల్లాలో పట్టుబడిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలను అడిషనల్ డీజీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరించారు. అంతేకాకుండా ఈరోజు కూడా ఏజెన్సీలో నక్సల్స్, పోలీసులకు మధ్య కాల్పులు జరిగినట్లు తెలిపారు. ఉదయం ఏడు గంటల సమయంలో ఏజెన్సీలో కాల్పులు జరిగాయని.. ఏడుగురు నక్సలైట్స్ చనిపోయారని తెలిపారు. వీరిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారన్నారు. వారిని పూర్తిగా గుర్తించాల్సి ఉందని చెప్పారు. మారేడుమిల్లిలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈఎన్‌కౌంటర్ జరిగినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో జ్యోగారావు అలియాస్ టేక్ శంకర్ ఒక్కరినే గుర్తించామని తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన జ్యోగారావు పదేళ్లుగా మావోగా ఉన్నారని.. ఇతర సమాచారాన్ని త్వరలోనే వెల్లడిస్తామని ఏడీజీ తెలిపారు. డీజీ ఇంకా మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి ఏపీకి రావాలని మావోయిస్టులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిఘా వర్గాలు వారి కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. నవంబరు 17న కీలకమైన ఆపరేషన్ చేపట్టామని.. నిన్న మారేడుమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా, మరో ఐదుగురు ఎన్ కౌంటర్‌లో చనిపోయినట్లు చెప్పారు. వాళ్ల నుంచి సేకరించిన సమాచారంతో ఎక్కడెక్కడ మావోయిస్టులు ఉన్నారని దృష్టి పెట్టామని అడిషనల్ డీజీ వెల్లడించారు. ఎన్టీఆర్, కృష్ణా, కాకినాడ, కోనసీమ, ఏలూరు జిల్లాల నుంచి యాభై మంది మావోయిస్టులను పట్టుకున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎవరికీ ప్రమాదం జరగకుండా ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. ఈరాష్ట్ర చరిత్రలో ఇంతమంది కీలక వ్యక్తులను పట్టుకోవడం ఇదే ప్రథమమన్నారు.

# పల్లెల్లో మస్తు కిక్కు..



### ఆర్థికంగా నష్టపోతూ.. ఆరోగ్యం పాడవుతూ..

### పేరుకే కిరాణాషాపులు.. అమ్మేది అంతా మందే..

### గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

## చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

**గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతుంది. తెల్లారేసరికి మద్యం ఎక్కడి పడితే అక్కడ లభించడంతో కుటుంబాలను భిన్నాభిప్రాయం చేసుకుంటున్నారు. పేరుకే కిరాణా షాపులని లోపల అంతా మందే అని మహిళా సంఘాల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తొందర్లోనే స్థానిక సంస్థల ఎన్నికల కోడు పడబోతుంది. ఏది ఏమైనా బెల్ట్ షాపుల నిర్వాహకులు ఏం పట్టనట్టే ఉంటున్నారు. పోలీసుల ఎక్సైజ్ శాఖ అధికారుల రాజకీయ నాయకుల అండదండలతోనే మద్యం విక్రయిస్తున్నారని తెలుస్తుంది. మద్యానికి బానిసలైన వారు అధికారేట్లతో కొనుగోలు చేసి తాగుతూ ఆర్థికంగా చితికి పోతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

ఆలేరు నవంబర్ 19 (ప్రజా జ్యోతి ) మద్యం ఒకప్పుడు మండల కేంద్రంలోనే వైన్ షాపులలో మాత్రమే దొరికేది. కానీ బెల్ట్ షాపులు గ్రామాలలో వేలవడంతో పల్లె ప్రజల జీవితాలు పాడవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వాడకో బెల్ట్ షాపు తెరిచి మద్యం ప్రియుల చేతిలకు అందిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా తెల్లవారుజామునే బెల్ట్ షాపుల ముందు మందుబాబులు బారులు తీరుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబ వ్యవహారం చిన్నాభిన్నమవుతుంది. అనేకమంది యుక్త వయసులో ఉన్న యువకులు అందుబాటులో మద్యం లభించడంతో మద్యానికి బానిసై కుటుంబాలు కూల్చుకుంటున్నారు. దీంతో రోజు కుటుంబంలో అల్లర్లు గొడవలు జరుగుతున్నాయి. పచ్చని సంసారం కలిసిమెలిసి ఉన్న కుటుంబంలో మద్య మద్యం చిచ్చు పెడుతుంది. కొంతమంది అయితే మద్యానికి బానిసై కుటుంబ సభ్యులపై దాడులకు దిగుతున్నారు. గతంలో గ్రామాలలో ఒకటి లేదా రెండు మద్యం షాపులు ఉ



ండేవి బెల్ట్ షాపుల నిర్వాహకుల ఆదాయం గణనీయంగా పెరగడంతో గమనించిన వ్యక్తులు చాలామంది మద్యం షాపులు తెరూస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే బెల్ట్ షాపులలోనే మటన్ చికెన్ ఫ్రై తో పాటు సకల సదుపాయాలు కల్పించడంలో మద్యం ప్రియులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా మద్యం ధరలకు పెంచి సామాన్య జనాల జోబులు చిల్లు పడుతున్నాయి. దీంతో ఆర్థికంగా ఆరోగ్యపరంగా భారీగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంతాల్లో పిచ్చలవిడిగా అమ్ముతున్న బెల్ట్ షాపులను మూసివేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో బెల్ట్ షాపులు అధికంగా ఉండడంతో కుటుంబాల మధ్య గొడవలు మొదలవుతున్నాయి బెల్ట్ షాపులు బంద్ చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు మహిళలు చెబుదామని వస్తే ఆఫీసులో ఒక్కరు తప్ప ఎవరూ ఉండరు. స్థానిక ఎస్సై సీఐ పది రోజులకు ఒకసారి కూడా రాలేకపోవడం తో తమ బాధలు చెప్పుకుందామని మహిళా సంఘాలు చాలాసార్లు వచ్చిన అధికారులు లేకపోవడం, జరుగుతుంది.

గత ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ అధికారులు సమయపాలన పాటించి గ్రామాలలో బెల్ట్ షాపులు అమ్మకుండా చేసేవారు కానీ ఇప్పుడు మాత్రం అది ఏమీ జరగడం లేదు స్థానిక సీఐ,ఎస్ఐ లపై జిల్లా సూపరెంటెంట్ అధికారి చర్య తీసుకుని ఎక్సైజ్ శాఖ ఆఫీసులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకునే విధంగా చూడాలి.

## ఖమ్మంలో డిసెంబర్ 26న.. సిపిఐ శతాబ్ద పోరాటాల సభ

**అమరుల త్యాగాలు, సమరశీల పోరాటాలే సిపిఐ లక్ష్యంగా ముందుకు**

**దేశ స్వాతంత్ర్య, తెలంగాణ విముక్తి పోరాటాలలో సిపిఐ ముందుంది**

**దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిపిఐ పార్టీ**

**బలమైన ప్రజా ఉద్యమాలకు నల్లగొండ, మునుగోడు కేంద్ర బిందువులు**

**రాచకొండ కేంద్రంగా సిపిఐ అనేక ఉద్యమాలలో విజయం**

**సిపిఐ 100 ఏళ్ళ ప్రచార జాతలో సిపిఐ నేత, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 19, (ప్రజాజ్యోతి) : సిపిఐ పార్టీ గత శతాబ్ద కాలంగా అమరుల త్యాగాలు సమరశీల పోరాటాలతో మరింత ముందుకు సాగుతున్నదని ఆ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. సమ సమాజం కోసం వేలాది మంది సిపిఐ నేతలు, కార్యకర్తలు ఈ ప్రజా ప్రస్థాన



పోరాటాలలో అమరులయ్యారని నెల్లికంటి సత్యం గుర్తు చేశారు. డిసెంబర్ 26 నాటికి సిపిఐ పార్టీ భారతదేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శతాబ్దపు పోరాటాల ప్రస్థానాన్ని ప్రజలకు వివరిస్తూ బస్సు యాత్రలను చేపట్టారు. మహబూబ్నగర్ జిల్లా గద్వాలలో ఈ నెల 15న ప్రారంభమైన సిపిఐ బస్సు జాత మునుగోడు నియోజకవర్గంలో రెండు రోజులుగా నిర్వహిస్తూ బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చేరుకున్నది. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ ల నాయకత్వంలో జరుగుతున్న ఈ బస్సు జాతకు యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దుబ్బాక భాస్కర్ ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కేంద్రం లో



స్వాగతం పలికారు. స్థానిక చౌరస్తాలో జరిగిన ఈ ప్రచార జాత సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సిపిఐ పార్టీ గత శతాబ్ది కాలంగా భారత దేశ స్వాతంత్రం కోసం, తెలంగాణ విముక్తి సాయుధ పోరాటంలో సిపిఐ పార్టీ ముందుండి పోరాడిందన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు మహిళలు విద్యార్థులు అణగారిన వర్గాల హక్కుల కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిన చరిత్ర సిపిఐ కి దక్కిందన్నారు. స్వాతంత్రానంతరం భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం అనేక ఉద్యమాలను నిర్వహించిందన్నారు. తెలంగాణలో నిజాం సర్కార్, భూస్వాములు, దొరలు, జాగీర్దారులు, దేశముకులు దోపిడీదారులకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో వందలాది మంది అమరులయ్యారన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం, దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ బలమైన ఉద్యమాలను చేపట్టి విజయం సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కు, మునుగోడు నియోజకవర్గానికి కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రత్యేక స్థానము ఉన్నదన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ కేంద్రంగా జరిగిన పోరాటాలను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఫ్లోరిన్ నీటికి వ్యతిరేకంగా కృష్ణా జలాల కోసం అనేక ఏళ్లుగా సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. రాచకొండలో ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ కు, బీడీఎల్ కంపెనీలకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సిపిఐ పార్టీ విజయం సాధించిందని గుర్తు చేశారు. అమరుల త్యాగాలతో ముందుకు సాగుతున్న సిపిఐ పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ 100 సంవత్సరాలలో సిపిఐ చేసిన పోరాటాలను స్మరిస్తూ మరింత ముందుకు వెళ్లడానికి ఖమ్మం లో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నెల్లికంటి సత్యం ప్రజలను కోరారు. ఈ ప్రచార జాతలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, జిల్లా కమిటీ సమితి సభ్యులు కురిమిద్ద శ్రీనివాస్, చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, నాయకులు రుద్ర రాములు, పబ్బు మాధవులు, పద్మాచారి, ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, జంగయ్య, ఈద మల్లయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, సింగపంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ క్లెయిమ్డ్ డిపాజిట్లకు ఇక మోక్షం

మొదటిపేజీ తరువాయి..

వారసులైన ఎడల నిరూపయోగంగా బ్యాంకుల్లో ఉండిపోయిన సదరు సొమ్ములు చాలా సులభంగా మీ చేతికి వస్తాయి. బ్యాంకుల్లో మిగిలిన చిన్న మొత్తాలు, డిపాజిట్లు, ఇలా ఎన్నో వివరాల గురించి చాలా మందికి తెలియక పోవడంతో అవి అలాగే ఉండిపోయాయి. భారత రిజర్వ్ బ్యాంక్ ప్రకారం, బ్యాంకు ఖాతాల్లో 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అలా మిగిలిన డబ్బులు 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు'గా పరిగణించబడతాయి. ఇవి సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, లోన్ బ్యాలెన్స్‌లు, చెక్‌లు, ట్రాన్స్‌ఫర్లు, ప్రీపెయిడ్ కార్డుల్లో మిగిలిన మొత్తాలు లేదా విదేశీ కరెన్సీ డిపాజిట్లు కూడా ఉండవచ్చు.

## నేడు బీహార్ సీఎంగా మరోమారు నితీశ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం గురువారం కొలువు తీరనుంది. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగియనుండటంతో ముఖ్యమంత్రి పదవికి నితీశ్ కుమార్ బుధవారం సాయంత్రం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను సమర్పించారు. ఎన్డీయే సభ్యుల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేశారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమను ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. ఇందుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. నితీశ్ రాజీనామాను వెంటనే ఆమోదించారు. నితీశ్ వెంట గవర్నర్‌ను కలిసి వారిలో ఎల్‌జేపీఆర్‌వీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఆర్‌ఎల్‌ఎం చీఫ్ ఉపేంద్ర కుష్వాహ తదితరులు ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా బుధవారం ఉదయం నుంచి పాట్నాలో వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. జేడీయూ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతగా నితీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేతలు సైతం సమావేశమై పార్టీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా తిరిగి కొనసాగించాలని నిర్ణయించారు. అనంతరం ఎన్డీయే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దిలీప్ జైశ్వాల్, సామ్రాట్ చౌదరి, చిరాగ్ పాశ్వాన్, కేశవ్ ప్రసాద్ మౌర్య, విజయ్ కుమార్ సిన్హా, రాజు తివారి సహా ఎన్డీయేకు చెందిన 202 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఎన్డీయే లెజిస్లేచర్ పార్టీ నేతగా నితీశ్ కుమార్ పేరును సామ్రాట్ చౌదరి ప్రతిపాదించగా, ఎమ్మెల్యేలంతా బలపరిచారు. దీంతో నితీశ్ 10వ సారి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానంతరం నితీశ్ సారథ్యంలోని పలువురు నేతలు గవర్నర్‌ను కలుసుకున్నారు. మరోవైపు, నితీశ్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. పాట్నాలోని గాంధీ మైదానంలో 20వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటలకు ప్రమాణస్వీకారం ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు ఈ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరవుతున్నారు. దీంతో బిహార్‌లో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. తదుపరి ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ ఖరారయ్యారు. ఈ మేరకు ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు.. తమ కూటమి నేతగా నీతీశ్‌ను ఎన్నుకున్నారు. జేడీయూ సుప్రీం నితీశ్ కుమార్ ఎన్డీయే (ఔఆం) నేతగా బుధవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఆయన బిహర్ ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారానికి మార్గం సుగమమైంది. కొత్త మంత్రివర్గంలో బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా తిరిగి ఉప ముఖ్యమంత్రులుగా కొనసాగనున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967